SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఏజెంట్లు కావలయును

మా 1967 వ సంవత్సరము సాంత డిజైనుం క్యాలెండర్సును ఆర్డర్లు బుక్‌చేయుటకు అనుభవము గల ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన షరతులు, మంచి కమిషన్.

వివరములకు :—

South India Calendar Agencies
Phone 159; Main Road, CHIRALA (A. P.)
బ్రాంచి : విజయవాడ (A. P.)

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 58. సంచిక 121

ప్రతి వారికీ నచ్చినది!
బిస్కెట్
బార్బీ బిస్కట్లు
పిల్లలకిస్కట్ కంపెనీ వారు
తయారు చేసినవి
NAVIN

విజయవాడ, శనివారం 30-7-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 10 పైసలు

ఎన్నికల సంఘంలో ఖాళీ పూర్తికి ఆగస్టు 18న పి.సి.సి. సమావేశం

ప్రధాన కార్యదర్శి ప్రకటన: అధికార పక్షం అభ్యర్థి నిర్ణయం విషయంలో ముఖ్యమంత్రికే సర్వాధికారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 29

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో రిక్తస్థానాలైన శ్రీ అలపాటి వెంకట్రామయ్య స్థానాన్ని భర్తీచేయడానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సర్వసభ్యసమావేశం ఆగస్టు 18వ తేదీన గురువారం మధ్యాహ్నం 12 గంటలకు గాంధీభవనంలో జరుగుతుందని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి యివాళ ఒక ప్రకటన చేశారు.

అధికారపక్షం, తమ అభ్యర్థిని నిర్ణయించే అధికారం ముఖ్యమంత్రికే ఇచ్చారు

ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులందరికి కూడా ఈ సమావేశం నోటీసు యివాళే పంపిస్తున్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి యివాళ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని ఆనంద నిలయంలో కలుసుకొని సమాలోచనలు చేశారు. ఇవాళ ముఖ్యమంత్రినివర్తికమంత్రిడాక్టర్ మర్రిచెన్నారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శీలం సిద్ధారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ వి. బి. రాజు కలుసుకొని ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశం ఏర్పాటు గురించి సమాలోచనలు జరిపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘంలో ఖాళీ స్థానానికి అధికారవర్గ అభ్యర్థిగా ఎవరిని పెట్టవలసిందీ నిర్ణయించే సర్వాధికారం ముఖ్యమంత్రికి ఇవ్వబడిందని అధికారవర్గ ప్రతినిధి ఒకరు తెలియజేశారు. రోజు రోజుకూ అధికారవర్గ బలం దినదినాభివృద్ధి పొందుతోందని కూడా ఆయన అన్నారు.

అధికారవర్గ అభ్యర్థిగా శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, అల్లూరి బాపిరాజు, మంత్రి శ్రీ ఎన్. వెంకటరామనాయుడు గారల పేర్లు వినిపిస్తున్నాయి. ప్రత్యర్థివర్గ అభ్యర్థిగా శ్రీయుతులు కొత్త రఘురామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, బులుసు ప్రభాకర పట్టాభిరామారావు గార్ల పేర్లు వినిపిస్తున్నాయి. శ్రీ బ్రహ్మయ్య శాసన మండలి అధ్యక్షులుగా వున్నారు గనుక పోటీ వుంటే నిలబడరనీ, ఏకగ్రీవమైతే అభ్యంతరాలు లేక పోవచ్చుననీ అంటున్నారు. అయితే ఇప్పటికే ఏకగ్రీవ ఎన్నిక మాటలు మాటలుగానే వుండిపోయాయనీ అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.



ఆస్ట్రేలియా పార్లమెంటరీ ప్రతినిధివర్గం సభ్యులు 25 న ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొన్నారు. ప్రతినిధివర్గం నాయకులు శ్రీ ఆర్. డబ్లియు. సి. స్వార్ట్జ్ ఎడమప్రక్క చివర కూర్చొని వున్నారు.

ఆగస్టు 4వ వారంలో ప్రధానమంత్రి హైదరాబాద్ రాక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆగస్టు నెల 4 వ వారంలో రాష్ట్ర రాజధానికి స్వల్ప పర్యటనకు రాగలరని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

ముఖ్యమంత్రి నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో, మాట్లాడుతూ శ్రీమతి గాంధి నాగార్జునసాగర్ డామువద్దకు వెళ్లి రెండవ పంటకు కాల్వలకు నీరు విడుదల చేయడానికి వీలుగా, ఆమెతో చర్చించి పర్యటన తేదీపై తుదినిర్ణయం చేస్తామని తెల్పారు.

ఆగస్టు 3వ తేదీన ఢిల్లీలో జరిగే జాతీయాభివృద్ధి మండలి సమావేశానికి తాను హాజరు అవుతున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఆయుర్వేదంపట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

లోక్‌సభలో కాంగ్రెస్, ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ, జూలై 29 :

ఆయుర్వేద వైద్య విధానాభివృద్ధికి అవసరమైన చర్యలను తీసికోకపోతున్నందుకు, నేడు లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్షాల సభ్యులు ప్రభుత్వాన్ని విమర్శించారు

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ ఎ. టి. శర్మ తమ అఖిల భారత ఆయుర్వేద వైద్యమండలి బిల్లును ప్రజాభిప్రాయానికి నివేదించవలసిందిగా కోరుతూ ప్రతిపాదించిన తీర్మానంపై జరిగిన చర్చలో అల్లోపతి వైద్య పట్టభద్రులతో దేశీయవైద్య పట్టభద్రులకు సమాన అధికార హోదాను యివ్వకపోతే, యీ విధానం అభివృద్ధిచెందదని, అనేకమంది సభ్యులు— అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్య శాఖ డైరెక్టరేట్లలో దేశీయ వైద్యవిధానం పట్ల ఆసక్తిలేని అల్లోపతి పట్టభద్రులు అధికారంలో ఉండడంవల్ల యింతకాలంగా ఆయుర్వేదం దెబ్బతిన్నదని కూడా వారు అన్నారు.

ఆయుర్వేదం ప్రాచీనకాలంనుంచీ వస్తున్నదే కాకుండా, భారతప్రజల ఆర్థికస్థితికు తగినదనీ, సులభంగా లభ్యమయ్యేదీ, పైగా బాగా పనిచేసేదీ అనీ సభ్యులు అన్నారు.

అఖిల భారత ఆయుర్వేద వైద్యమండలికి నెలకొల్పాలనీ, ఆయుర్వేద వైద్యులకు సంబంధించి అఖిల భారత రిజిస్టర్‌ను ఏర్పాటు చేయాలనీ శ్రీ శర్మబిల్లు కోరుతోంది.

ఈ బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలని ప్రతిపాదిస్తూ, ఆయుర్వేదంపట్ల ప్రభుత్వం కేవలం మాటలతో సానుభూతిని వ్యక్తం చేస్తున్నదని శ్రీ శర్మ విమర్శించారు. ఆయుర్వేదమండలి లేకపోతే, యీ విధానానికి, బోధనకు ప్రమాణాలను రూపొందించడం సాధ్యం కాదన్నారు.

నాగార్జున సాగరం కు ఋణం

న్యూఢిల్లీ, జూలై 29 : 'నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 1966-67 సంవత్సరానికి రు. 2.12 కోట్లను కేంద్ర నీటిపారుదల విద్యుత్ శాఖ మంజూరుచేసింది.

దీనితో ఇంతవరకు మంజూరుచేసిన ఋణం రు. 106 కోట్లను దాటింది.

ప్రస్తుతం ఇచ్చిన ఋణంపై సాలీనా వడ్డీరేటు 5½ శాతం. ఈ ఋణాన్ని 20 సంవత్సరాలలో తీర్చాలి. అప్పు తీర్చడం 11వ సంవత్సరంనుంచి ఆరంభం అవుతుంది.

బెనారస్ హిందూ విశ్వ విద్యాలయం మూసివేత

వారణాసి, జూలై 29: కొందరువిద్యార్థులు, బయటికక్కుల క్రమశిక్షణారాహిత్యం, అవుడి చర్యలు, దవుర్జన్య సవర్తన కొనసాగడాన్ని పురస్కరించుకొని బెనారస్ హిందూ విశ్వ విద్యాలయాన్ని అధికారులు నిరవధికంగా మూసివేశారు.

నేడు విశ్వవిద్యాలయం కేంద్ర కార్యాలయంలో విద్యార్థులూ సంఘం సభ్యుల సమావేశం జరుగుతుండగా విద్యార్థులు రాళ్లురువ్వారు. దీనివల్ల అధ్యక్షులతో సహా కొందరు గాయపడ్డారు. విశ్వవిద్యాలయం అధికారుల విజ్ఞప్తిపై శాంతి భద్రతల రక్షణకు పోలీసులు విశ్వవిద్యాలయం ఆవరణలో ప్రవేశించారు.

సిమెంట్ కంట్రోలు రద్దుపై లోక్‌సభలో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, జూలై 29: కంట్రోలు తొలగించిన అనంతరం సిమెంటు పంపిణీకై సిమెంటు పరిశ్రమ నెలకొల్పిన పద్ధతిని నేడు లోక్‌సభలో సభ్యులు నిశితంగా విమర్శించారు.

నిన్న రాజ్యసభలో కూడ యిదేరీతిగా విమర్శలు వచ్చాయి. రాజ్యసభలో పలానే నేడు లోక్‌సభలో గూడ సభ్యులు కంట్రోలు తొలగింపు విషయమై పునః పరిశీలన జరగాలని కోరారు. ఇది ఇదివరకువలెనే ప్రభుత్వ వ్యాపార సంస్థ పంపిణీ చేపట్టేవిషయం ఆలోచించాలని వారు కోరారు.

సభ్యుల విమర్శకు పరిశ్రమల శాఖ ఉపమంత్రి శ్రీ బిభుతేంద్ర మిత్ర సమాధానం చెబుతూ ప్రభుత్వ వాణిజ్యసంస్థ నిర్వహించిన రీతిలోనే యిప్పుడు గూడా పంపిణీ జరుగుతున్నట్లు చెప్పారు.

కొంతమంది నిల్వదారులు, నిల్వలను దాచిపెట్టాలనే ప్రయత్నం చేసినమాట నిజమేనని ఉపమంత్రి అంగీకరిస్తూ వారిపై చర్య తీసుకొనబడగలదని అన్నారు.

సిమెంటు కంట్రోలు విషయమై ప్రస్తుతం అమల జరుపుతూన్న పద్ధతిని ప్రతిపక్షాలలోనూ కాంగ్రెస్ సభ్యులు గూడ విమర్శించారు. వినియోగదారుల శ్రేయస్సుకు గాక, కొంత మంది పెత్తందారుల శ్రేయస్సుకే ప్రభుత్వం పాటుపడుతున్నదని శ్రీ భగవత్ జా ఆజాద్(కాంగ్రెస్) విమర్శించారు.

ధరల అదుపునకు ఉన్నతాధికార సంఘం

శాశ్వత ప్రాతిపదికపై ఏర్పాటు చేయాలని రాజ్యసభలో తీర్మానం

న్యూఢిల్లీ, జూలై 29 : అత్యవసర వస్తువుల ధరలను సమర్థంగా అదుపుచేసేందుకు, నేటివ్యాప్తంగా అత్యవసర వస్తువుల పంపిణీని క్రమబద్ధం చేసేందుకు, ఒక శాశ్వత ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని కోరుతూ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం.ఎం. థారియా ప్రవేశపెట్టిన తీర్మానంపై నేడు లోక్‌సభలో చర్చ జరిగింది.

ప్రణాళికాబద్ధంగా ఎన్ని ప్రయత్నాలు జరిపినప్పటికీ సామాన్య మానవునికి ప్రయోజనం సిద్ధించలేదని శ్రీ థారియా అన్నారు. తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉన్నదనీ, వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయనీ ఆయన చెప్పారు. భారత్‌లో టోకు ధరల స్థాయి మరే ఇతర దేశంలోకన్నా ఎక్కువని అన్నారు.

అహేతుకమైన అలాంటి రద్దుచేయాలనీ, అత్యవసర వస్తువులను కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు సేకరించి సమంజసమైన ధరలకు న్యాయముగా పంపిణీచేయాలని ఆయన సూచించారు. దళారీలను తొలగించి ఉత్పత్తిదారుడు, వినియోగదారుల మధ్య నేరుగా సంబంధాలు కల్పించాలన్నారు. అత్యవసర వస్తువులపై వాయిదా వ్యాపారాన్ని వెంటనే నిషేధించాలనీ, ఉత్పత్తికి సంబంధించిన అవసరాలకు బ్యాంకులు ఇచ్చే ఋణాలపై నిర్బంధాలు విధించాలనీ ఆయన కోరారు. పెద్ద పెద్ద నగరాలలో వినియోగదారుల సహకార సంఘాలు, డిపార్టుమెంటల్ స్టోర్సులు ఏర్పాటు చేయటం అత్యవసరమన్నారు.

అత్యవసర వస్తువుల ధరలను తగ్గించేందుకు వెంటనే, నిర్దిష్టమైన అదుపు చర్యలు గైకొనాలని ఆయన కోరారు.

దొంగ నిల్వదారులు, బ్లాక్ మార్కెటీర్లకు శిక్షలు విధించటం, సంచార న్యాయస్థానాల ద్వారా విచారణ జరిపించటం జరగకపోతే ధరలు తగ్గవని ఆయన చెప్పారు.

పాడుపు చర్యలతోపాటు, ముగ్గురుకన్నా ఎక్కువమంది పిల్లలున్నవారిపై ఆర్థిక ఆంక్షలు విధించాలని ఆయన సూచించారు.

రూపాయి విలువ తగ్గింపును గురించేకాక, దేశపు రూపురేఖలు, పరిపాలన విలువకూడా తగ్గిపోయినందుకు ప్రజలు ఆందోళన చెందుతున్నారని శ్రీ థారియా అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ దయాభాయ్ పటేల్ మాట్లాడుతూ, పద్దెనిమిది సంవత్సరాలపాటు సాగిన 'నెహ్రూ ప్రణాళిక'వల్ల దేశానికి సంక్రమించిన ముఖ్యమైన సమస్యపైకి సభ దృష్టిని పుల్లించినందుకు శ్రీ థారియాకు కృతజ్ఞత తెలిపారు. యాంత్రిక పరికరాల ఉత్పత్తికి కోట్ల రూపాయలు ఖర్చు అవుతున్నప్పటికీ, వాటిలో 50 శాతం మూలధనం ఉన్నాయని ఆయన అన్నారు.

అన్ని విధాలైన ఆర్థిక నిబంధనలు విస్మరించి ప్రణాళికా రచనసాగుతున్నదని శ్రీ పటేల్ విమర్శించారు. దుర్భిక్షంలోనూ, గైకొన్న చర్యలలోనూ విప్లవాత్మకమైన మార్పు జరగకుంటే దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడదన్నారు. ఆహార మండలాలు రద్దు చేయాలన్నారు.

చిన్న దుకాణదారులైనా, మంత్రి అయినా ఎవరు బ్లాక్ మార్కెట్ చేసినా ఒకే విధంగా దండించాలని శ్రీ పటేల్ చెప్పారు. పనులలో పని గైకొనకపోవటం, పూర్తిగా అప్పుమీదనే నడవటం కాంగ్రెసుపార్టీని ఆవహించిన లక్షణాలని ఆయన అన్నారు.

శ్రీ అబిద్‌అలీ (కాం) మాట్లాడుతూ, ప్రణాళికా సంఘం తన కర్తవ్య నిర్వహణలో పూర్తిగా విఫలమైనదని విమర్శించారు. దేశపు ప్రాథమిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికా రచన జరగాలన్నారు. ధరల అదుపునకు ఉన్నతాధికార సంఘం నియమించాలన్న సూచన తమకు ఉత్సాహం కలిగిస్తున్నదని ఆయన చెప్పారు.

శ్రీ బంకాబిహారీదాస్ (పి.ఎస్.పి.) మాట్లాడుతూ, ప్రభుత్వం సామ్యవాద ఆదర్శాన్ని భూస్థాపితం చేసివేసిందని విమర్శించారు. లోటు దారీ ఆర్థిక విధానాన్ని అనుసరింపబడుతున్నదన్నారు. ఎక్సైజ్ సుంకం, అమ్మకంపన్ను వల్ల ధరలు పెరుగుదలకు దోహదం చేస్తున్నవన్నారు.

నాలుగవ ప్రణాళికలో లోటుదారీ ఆర్థిక విధానం అనుసరింపబడదని ప్రభుత్వం ప్రకటించాలని శ్రీ దాస్ కోరారు. దేశీయ, విదేశీయ వాణిజ్యాన్ని జాతీయంచేయాలని, అభివృద్ధికి సంబంధించిన ఖర్చును తగ్గించాలని ఆయన సూచించారు.

భారత, అమెరికాలమధ్య వియత్నాంపై చర్చలు

—అధికార ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 29

భారత, అమెరికాల మధ్య వియత్నాంపై వాషింగ్టన్‌లోను న్యూఢిల్లీలోను సంప్రదింపులు జరుగుతున్నాయని అధికార ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు.

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ గత రెండు రోజులుగా విదేశాంగ కార్యాలయంలో పలు సంప్రదింపులు జరుపుతున్నారు. ఆయన నేడు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌తో ఒక గంటపాటు చర్చలు జరిపారు.

ఆగస్టు ప్రారంభంలో శ్రీ బౌల్స్ ఆగ్నేయాసియాలో ఒక వారం రోజులపాటు పర్యటిస్తారు. ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయంద్వారా తెలిసినదానినిబట్టి శ్రీ బౌల్స్ నాలుగురోజులపాటు సైగాన్‌లో ఉంటారు. అనంతరం బాంకాక్, వైజిలేన్‌కూడా వెడతారు.

వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ బి.కె. నెహ్రూ భారతప్రభుత్వంతో సంప్రదించేందుకు ఇక్కడికివచ్చారు.

న్యూఢిల్లీ, జూలై 29 : పశ్చిమబెంగాల్ పరిస్థితిని అధిగమించడంలో కేంద్రం పశ్చిమబంగవారికు సహాయంచేయగలదని ఆ రాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటు సభ్యులకు ప్రధాని శ్రీమతి గాంధి నేడు హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు శాశ్వత ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ పి. నాగభూషణరెడ్డి చేత న్యాయమూర్తి శ్రీ పి. బసిరెడ్డి రాజభవన్‌లో జూలై 27 న ప్రమాణం స్వీకరింపచేస్తున్న దృశ్యం.

అతివృష్టికి గురైన ప్రాంతాలకు సహాయం

—ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 29:

అతివృష్టివల్ల దెబ్బతిన్న ప్రాంతాల విషయమై ప్రజల బాధలను సానుభూతితో పరిశీలించి ప్రభుత్వం తగు చర్య తీసుకొనగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ప్రకటించారు

అనావృష్టితో బాధపడిన రైతాంగానికి యీ మధ్య కొన్నిచోట్లలో కొంతవరకు బాధను ఉపశమింప జేసినప్పటికీ, తెలంగాణాలో కొన్ని చోట్ల చెరువులు పొంగి పొయ్యాయనీ, మరి కొన్ని చోట్ల చెరువులోకి నీరు రాలేదని వార్త వచ్చిందనీ ముఖ్యమంత్రి పత్రికా ప్రతినిధులకు తెలియ జేశారు.

రాష్ట్రంలో పరిపాలనా సంబంధమైనటువంటి వ్యవహారాలను, ఆహార సమస్యను, కాలమాన స్థితిగతులను, వచ్చే ఎన్నికలకు శాంతి భద్రతల రక్షణ నిమిత్తము బందోబస్తు ఏర్పాట్ల పరిశీలనకు ఆగస్టు 11, 12 తేదీలలో జిల్లా కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేయబడినదని ముఖ్యమంత్రి చెప్పారు.

నాగార్జున జలాశయంలో యిప్పుడు 454 అడుగుల లోతు నీరు ఉన్నదనీ, 495 అడుగుల నీరు ఒక వారం రోజులలో రాగలదని అధికారులు చెబుతున్నారనీ, కాలవలోకి నీరు వదిలే ప్రారంభోత్సవానికి ఆగస్టు ఆఖరు వారంలో ఒక తేదీని నిర్ణయించవలసిందిగా ప్రధానిని అర్థించబడుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

5వ ఉక్కు ఫ్యాక్టరీపై ప్రణాళికాసంఘనిర్ణయం

నాల్గవ ప్రణాళికలో అయిదవ ఉక్కు కర్మాగారాన్ని స్థాపించాలని ప్రధాన మంత్రి ఆదేశంపై ప్రణాళికా సంఘం వారు నిర్ణయం చేశారన్న వార్త సంతోషించ దగిందనీ, ఆ అయిదవ కర్మాగారం ప్రవీణుల సంఘ సిఫార్సు ననుసరించి దేశ శ్రేయస్సు దృష్ట్యా విశాఖలో ఏర్పాటు కాగలదని ఆశిస్తున్నానని ముఖ్యమంత్రి చెబుతూ, యీ నిర్ణయం బహిర్గత మైనప్పుడు ఆంధ్రుల సంతోషానికి అవధి ఉండదని పేర్కొన్నారు.

అసలీ ఉక్కు కర్మాగారం పని ప్రారంభించట మనేది జరిగితే దాని నిర్మాణం ఒకటి రెండేళ్లు ఆలస్యమైనా ప్రజలు సర్దుబాటు చేసుకొని గలరని, యీ సందర్భంగా ప్రధాన మంత్రికి రాష్ట్ర ప్రభుత్వమే గాక ప్రతిపక్ష నాయకులు శ్రీ లెల్లేటి విశ్వనాథం కూడా విన్నవించి ఉన్నారని ఆయన అన్నారు.

దుర్భిక్ష ప్రాంతాలకు నాల్గవ ప్రణాళికలో 50 కోట్లు ప్రణాళికా సంఘం వారు కేటాయించారన్నవార్తకు కూడాముఖ్యమంత్రి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

పరిపాలనలో ఉన్న ఉద్యోగాలతోనే సర్దుకుంటూ కొత్త ఉద్యోగుల నియామకం అవుచేసినందువల్ల రెండు కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఆదా చేసింపని ముఖ్యమంత్రి అన్నారు.

మద్రాసు రాష్ట్రంలో చిన్న మొత్తాల పొదుపు ఉద్యమంతో 12 కోట్లు పనులు చేయాలని నిర్ణయించేశారనీ, మనరాష్ట్రంలో యింతవరకు మూడు కోట్లే లక్ష్యంగా పెట్టుకోబడిందనీ, యీ లక్ష్యాన్ని కొంచెం విస్తృతం చేసే విషయంలో అధికారులతో మాట్లాడి నిర్ణయం చేస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

తాము ఆగస్టు 3వ తేదీన విశాఖపట్నం వెళ్ల గలమని ఆయన తెలియ జేశారు.

—:o:—

బ్రెజ్నేవ్‌తో కామరాజ్ సంప్రదింపులు

మాస్కో, జూలై 29 : కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ నేడు సోవియట్ కమ్యూనిస్ట్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రెజ్నేవ్‌తో 90 నిముషాలపాటు సంప్రదింపులు జరిపారు.

ఇది అంతరంగిక సమావేశం. భారత—సోవియట్ సంబంధాలను గురించి, ఉభయ దేశాలకు సంబంధించిన అంతర్జాతీయ వ్యవహారాలను గురించి వీరు చర్చించినట్లు తెలుస్తోంది. మద్రాసు పారిశ్రామికమంత్రి శ్రీ వెంకట్రామన్‌కూడ చర్చలలో పాల్గొన్నారు.

వీరు చర్చించిన విషయాలను ఎవరూ వెల్లడించలేదు. వీరి చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయని తెలుస్తోంది.

—:o:—

సోషలిస్ట్ రిపబ్లిక్‌గా భారత్ ఆభివర్ణన

కాంగ్రెస్ సభ్యుని అనధికార బిల్లు ఉపసంహరణ

న్యూఢిల్లీ, జూలై 29 : భారత్‌ను సర్వసత్తాక ప్రజాస్వామ్య లౌకికరిపబ్లిక్‌గా అభివర్ణిస్తూ ఉద్దేశంగా రాజ్యాంగాన్ని సవరించాలని కోరుతూ కాంగ్రెసు సభ్యుడు శ్రీ కృష్ణదేవ్ ప్రతిపాదించిన అనధికార తీర్మానం నేడు లోక్‌సభలో ఉపసంహరింపబడింది.

తీర్మానంపై చర్చలో జోక్యం చేసుకుంటూ, పాలనాంగ్యాంగంలోని నిర్దేశక సూత్రాలు సామ్యవాదం పెంపుదలకు రూపొందించబడినదనీ, అందువల్ల ఈ సవరణ అవసరమనీ, దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ వి.సి. శుక్లా అన్నారు.

డాక్టర్ రవీంద్రనేత్ (కమ్యూ.) మాట్లాడుతూ, స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్యానికు చోటు లేకుండాపోయినదన్నారు. ప్రభుత్వం సామ్యవాదం అంటూ కబుర్లు మాత్రం చెబుతున్నదని, శ్రీ మధులిమాయే అన్నారు.

స్వతంత్ర భారతదేశంలో పూర్వంకన్నా అధికారులు మరింత బలవంతులైనారని, ప్రజాస్వామ్యం, సామ్యవాదం నెలకొల్పిన ప్రజలలో నైరాశ్యం ఆశలేదనీ శ్రీ ఆర్.వి. బడే (జనసంఘం) అన్నారు.

దేశంలోని వనరుల పూర్తి వినియోగానికి తోడ్పాటు

శాస్త్రవేత్తలకు ప్రధానమంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 29 :

దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తీర్చడానికి శాస్త్రవేత్తలు ముందుకు రావాలని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు విజ్ఞప్తి చేశారు.

నేడిక్కడ జరిగిన ఒక సభలో పదిమంది ప్రముఖ శాస్త్రవేత్తలకు శాంతి స్వరూప్ భట్నాగర్ స్మారక అవార్డులను శ్రీమతి గాంధీ బహూకరిస్తూ, భారతదేశంలో విరివిగా లభ్యమయ్యే అంగబలాన్ని, వస్తు సంపదను వీలయినంత ఎక్కువగా వినియోగించుకొనడానికి శాస్త్రవేత్తలు శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు.

"మన దేశంలో పుష్కలమైన వివిధ పరిశోధనాలయాలలో వున్నంతమంది శాస్త్రవేత్తలు ప్రపంచంలో బహుకొద్ది దేశాలలో మాత్రమే వున్నారు. మన శాస్త్రవేత్తలకు ముఖ్యంగా యువకులైనవారికి సృజనాత్మకమైన కృషి చేయడానికి మనం మంచి అవకాశాలు కల్పిస్తున్నామో లేదో నాకు తెలియదు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితిలో వ్యవసాయ ఆర్థిక విధానంచేపట్టినట్లయితే తాత్కాలికమైన ఉపశమనమనుకున్నా, అధికోత్పత్తి ద్వారానే, ఆర్థిక వ్యవస్థను సాంకేతికశాస్త్ర స్థాయికి తీసుకొని వెళ్ళడం ద్వారా సేభ్యబ్బందులను పూర్తిగా నివారించగలుగుతాము" అని ఆమె చెప్పారు.

"ఆకపుంచెరట్ల కొంతబట్ట" లో శాస్త్రీయ విజ్ఞానాన్ని కొనసాగిస్తామని ఆమె అన్నారు. శాస్త్రీయ పరిశోధనపై జరిగే వ్యయంలో ఏమాత్రం కోత విధించి దీర్ఘకాలంలో అభివృద్ధి కృషికి విఘాతం కలుగగలదన్న అభిప్రాయంతో ఆమె ఏకీభవించారు.

అయితే ప్రస్తుత ఇబ్బందులను శాస్త్రవేత్తలు ఉపేక్షించరాదని, వనరుల దుబారాని నిరోధించడానికి వారు సహాయపడాలని, వనరుల పూర్తి వినియోగానికి మార్గాలను సూచించాలని ఆమె చెప్పారు.

వనరుల విషయంలో మనదేశం ఇతర దేశాలకేమీ తీసిపోదనీ, శాస్త్రీయ రంగాలలో ప్రతిభకు మనకు కొరవలేదని, అయితే అవకాశాలు మాత్రం తక్కువగా ఉన్నాయని ఆమె అన్నారు.

వేతనాలదృష్ట్యా కాక, అవకాశాలకేనే మన శాస్త్రవేత్తలు ఇతర దేశాలకు వెడుతున్నారన్నారు.

ప్రముఖ శాస్త్రవేత్త పరిపాలనా సామర్థ్యం గల ప్రముఖ వ్యక్తి అయిన శాంతి స్వరూప్ భట్నాగర్ నవనవోన్మేష నిర్మాణానికి నెత్రోన్మీలనకలలను నిజం చేశారని ఆమె జోహార్లను అర్పించారు.

విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా మాట్లాడుతూ ఈ జోహారులు శ్రీ భట్నాగర్‌కు "జీవిత స్మారక చిహ్నాలు' కాగలవన్నారు.

శాస్త్రీయ పరిశోధనానంతరి డైరెక్టర్—జనరల్ డాక్టర్ హుస్సేన్ జహీర్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనను కేటాయించే సభలలో కొరత వుండరాదన్నారు.

ఆంధ్రపత్రిక

కావలెను

టెలిఫోన్ ఆపరేటర్స్, టెలిగ్రఫిస్టులు, సిగ్నలర్సు, వైర్‌లెస్ ఆపరేటర్స్ ఉద్యోగములకు ట్రెయినింగ్ ఇవ్వబడును. పూర్తి వివరములకు విద్యార్థులు తెలుపుచూ 25 పైసల ఎంపుడు. ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ టెలిటెక్నాలజీ (Regd. & Recognised) స్టేడియంరోడ్, రాజమండ్రి-2

మోటారు మాన్యుయల్

మెకానికల్ భాగము రు. 6/—, ఎలక్ట్రికల్ భాగమురు. 6, స్టీంఇంజన్ డ్రైవింగ్ రు. 5, ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు.5, మెకానిక్స్ గైడ్ రు. 5. అన్నియు తెలుగు పుస్తకములు. కోట దుర్గారామశర్మ, ఎం. ఇ., చింతగుంట పాలెం, మచిలీపట్నం పోస్టు. (కృష్ణా జిల్లా.)

ఆంధ్రా యూనివర్శిటి

కొండరు నోటీసు

No. AA1/295/66 D/ 23-7-66

"ఆంధ్రా యూనివర్శిటి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్‌కళాశాల కో ఆపరేటివ్ స్టోర్సు భవన నిర్మాణము" పనికి టెండర్లు రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్శిటీ, వాల్తేరు వారిచే తేది24—8—66 పాయంత్రం 4 గంటల వరకు తీసికొనబడును. షెడ్యూల్లు మరియు స్పెసిఫికేషనులు, వాటి వెల రు. 25/— చెల్లించి, దరఖాస్తు చేసి పొందవచ్చును.

యూనివర్శిటీ ఆఫీసు వాల్తేరు. } అకౌంట్స్ ఆఫీసర్.

ఆంధ్రా యూనివర్శిటి

కొండరు నోటీసు

No. AA 1/295/66 D/ 23-7-66

"ఆంధ్రా యూనివర్శిటి ఇంజనీరింగ్ కళాశాల యొక్క ఎన్. సి. సి. భవనము నిర్మించు పనికి" వాల్తేరు, ఆంధ్రా యూనివర్శిటీ, రిజిస్ట్రార్ వారిచే 22—8—66 తేది సా. 4 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. షెడూల్సు మరియు స్పెసిఫికేషనులకై వాటి ఖరీదు క్రింద రు. 25/—లకు చెల్లించి, దరఖాస్తు మీద రిజిస్ట్రార్ వారి నుండి పొందవలెను.

యూనివర్శిటీ ఆఫీసు వాల్తేరు. } అకౌంట్స్ ఆఫీసర్.

ఆంధ్రా యూనివర్శిటి

కొండరు నోటీసు

No. AA 1/437/66 D/ 23-7-66

"ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల, మెకానికల్ ఇంజనీరింగ్ పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుకు భవనము నిర్మాణము" నకు సీల్డు టెండర్లు వాల్తేరు ఆంధ్రాయూనివర్శిటీ, రిజిస్ట్రార్ వారిచే 25—8—66 తేది సా. 4 గంటల వరకు అందుకొనబడును. షెడ్యూల్సు మరియు స్పెసిఫికేషనులకై వాటి ఖరీదు క్రింద రు. 100/—లను చెల్లించి, దరఖాస్తు మీద రిజిస్ట్రార్ వారి వద్ద నుండి పొందవలెను.

యూనివర్శిటీ ఆఫీసు వాల్తేరు } అకౌంట్స్ ఆఫీసర్.

వేలం నోటీసు

1961 మోడలు బెడ్‌ఫోర్డు APP 4154 లారీ ది. 14—8—66 ఆదివారం మధ్యాహ్నం గం. 3—00 లకు గొల్లపాలెం గ్రామంలో కొప్పులవారిఫిలో "వాటి ఫైనాన్సు కార్పొరేషనువారి ఆవరణలో" వేలం వేయబడును. వేలం వేయబడే లారీని చూడదలచినవారు పైన తెలియపరచిన ఆవరణలో చూడవచ్చును. వేలంలో పాల్గొనదలచినవారు పాటపైముకు ముందుగా రు. 500/—లు డిపాజిట్టు చేయవలెను. పాట భాయమైన వెంటనే పాటసొమ్ములో వాలుగవవంతుసొమ్ము చెల్లించి మిగతా మొత్తమును పాట భాయవర్సిన 48 గంటలలోగా చెల్లించి లారీ డెలివరీ తీసుకోవలెను. పాట భాయపరుటకుగాని, లేక రద్దు పరచుటకుగాని ఏ కాలమందైనను మేనేజిమెంటుకు సర్వ హక్కులు కలవు.

వాణీ ఫైనాన్సు కార్పొరేషన్, కొప్పులవారి ఫీఫి, గొల్లపాలెం, (తూర్పు గోదావరి జిల్లా) తేది 22—7—66.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

నోటిఫికేషను

మొదటి ఎం. బి. బి. ఎస్. పార్టు I, బి.ఇ. I, (కొత్త రెగ్యులేషనుల ప్రకారము) మరియు మూడు యేండ్ల డిగ్రీ (పాత మరియు కొత్త రెగ్యులేషనుల ప్రకారము జరుపబడు) పరీక్షలకు పెనాల్టీ లేకుండా దరఖాస్తులు అందుకొనుటకై నిర్ణయింపబడిన ఆఖరుతేది 15 జులై 1966 నుండి ఇప్పుడు 6 ఆగస్టు 1966 తేదివరకు పొడిగింపబడ్డదైనది. ఈ తేది పొడిగింపు ఇతర పరీక్షలకు హాజరగు అభ్యర్థులకు వర్తింపదు.

పాత మరియు కొత్త రెగ్యులేషనుల ప్రకారము నడుపబడు మూడు యేండ్ల డిగ్రీ పరీక్షలు — (బి. ఏ., బి. ఎస్., బి. కాం. మరియు బి.ఎస్‌సి. (హోమ్‌సైన్సు) (1966 సెప్టెంబరు పరీక్షల తేదీ 1966 సెప్టెంబర్ 2 వ సోమవారం నుండి 1966 సెప్టెంబరు కడపటి సోమవారమునకు వాయిదా వేయబడిన పనియు ప్రకటించడమైనది.

ఇతర పరీక్షల ప్రారంభపు తేదీలలో ఎట్టి మార్పులులేక, లోగడ తెలిపిన షెడ్యూలు ప్రకారము నడపబడును.

(ఉత్తర్వులతో)

యూనివర్శిటీ ఆఫీసు తిరుపతి, 25—7—66. } బి. సుబ్బారావు, రిజిస్ట్రారు.

విజయవాడకు బియ్యం సరఫరా

అధికారుల వైఖరిపై జిల్లా పరిషత్తు సమావేశంలో విమర్శ

బందరు, జూలై 28 : "కృష్ణా జిల్లాలో ప్రధానమైన విజయవాడ పట్టణమునకు చిల్లర వర్తకులకు కేటాయించే 10 లేక 20 బస్తాల బియ్యానికు ఊరి ప్రాంతాలైన కోడూరు, కోడాలి, ఘంటసాల మిక్కిలి పై అధికారులు సర్టిఫికెట్లు యిచ్చినట్లయితే, వల్లని వెంటనే బియ్యం సిద్ధంగా లేదని చెప్పుటం, ఈ చిన్న పర్మిట్లు తిరిగి వెళ్లిపోవటం, ఏమిటో ఈ బియ్యాలు తరిగడం వల్ల అసమర్థ పాలనలోనికి లోపములు జరుగుచున్నదని, అందుచేత ఫుడ్ కార్పొరేషను ఒక కేంద్రం విజయవాడలో పెట్టి విజయవాడ పట్టణానికి బియ్యం సరఫరా చేయుటం లేనందున అని కలెక్టరు ఈ విషయంలో శ్రద్ధ చూపవలసినదిగా జిల్లా పరిషత్ సమావేశంలో ఆవర సమాధానపై ప్రసంగిస్తూ శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు సూచించారు.

పాఠ్యపుస్తకాలు లేకుండా పాఠాలు

8వ తరగతి సిలబస్ గెజెట్‌లో ప్రకటించిన ప్రకారం ఆచరణలో పెట్టాల్సిందిగా ప్రధానోపాధ్యాయులందరికి ఆదేశాలు పంపటం జరిగింది. అయితే సిలబస్ ప్రకారం పుస్తకాల ఎన్నిక యింకా జరగలేదు. పుస్తకాల ప్రకటన జరిగేలోగా మిగిలిన పాఠాలు బోధించమని ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని ఒక ప్రజాప్రతినిధి ఉపకార్యదర్శి శ్రీ కె.నరసింహారావుజనాబుచెప్పారు.

దానిపై సభ్యులు ప్రసంగిస్తూ యితర పుస్తకాలున్నప్పుడు ఒక్క గ్రామరువాత్రమే నని, యితర పుస్తకాల బోధనకు అవకాశం ఉండదని, పరిషత్, ప్రభుత్వానికి ఎందుకు తెలియ చేయకూడదని ఆడిగారు.

ఆగస్టు 15 నాటికి పుస్తకాలు రావచ్చని అధ్యక్షులు జవాబు యిచ్చారు.

పుస్తకాలున్నప్పుడే బోధన అంతంత మాత్రంగా ఉంటే అవి లేనప్పుడు బోధన ఎలా ఉంటుందో వూహించుకోవాలని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అన్నారు.

6 వ తరగతి ప్రవేశాలకు ధృవపత్రాలు

6 వ తరగతిలో ప్రవేశించే వారు తమ సంరక్షకుల నుండి, ప్రైవేటు ఉపాధ్యాయుని వద్ద 2 ఏండ్లు చదువుకుని అర్హుడని యోగ్యతాపత్రం ఉన్నప్పుడే చేర్చుకోవటం జరుగుతున్నదని కార్యదర్శి ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు.

ఈ ధృవపత్రాల వల్ల ఉపయోగం ఏమీ లేదని, ఈ విధానం మంచిది కాదని జిల్లా విద్యాధికారులైన విద్యాశాఖ డైరెక్టరుకు తెలియ చేయటం అవసరమని శ్రీ గుంటూరు భావనయ్య అన్నారు.

1966లో జిల్లాలో అప్పర్ ప్రైమరీ పాఠశాలలు 44 ఏర్పడ్డాయని కార్యదర్శి మరో ప్రశ్నకు జవాబు చెప్పారు.

ఆగస్టు 20 నుంచి ఢిల్లీలో "జాతీయ సమావేశం" ప్రారంభం

న్యూఢిల్లీ, జులై 29—కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ ఆగస్టు 20 వ తేదీనాడు ఇక్కడ ఒక "జాతీయ సమావేశాన్ని" ప్రారంభిస్తారు. సమావేశంలో సోషలిజం, సామ్యవాదం, ఆలీన విధానం, జాతీయ సమైక్యత మున్నగు విషయాలు చర్చింపబడుతాయి. దీనికి కార్మిక మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం అధ్యక్షత వహిస్తారు.

కావలెను

ఒంగోలు సేయింటు తేరేసా హైస్కూలులో వెంటనే జీరుటకు ఒక తెలుగు జూనియర్ పండితుడు కావలెను. కరస్పాండెంట్, సేయింటు తేరేసా హైస్కూలు, ఒంగోలు

ప్రాసెస్ యంత్ర పరికరములు

హంటర్ పెన్‌రోస్ టిన్ ప్రెస్ లెన్సు, స్క్రీనులు 2గైరాలతోగల 15"X12" హంటర్ పెన్‌రోస్ కెమెరా—విదేశీ తయారు. సెకండ్‌హాండ్, విక్రయమునకుగలదు. కావలసిన వారు పోస్టు బాక్సు నెం. 71, మద్రాసు—1 కు వ్రాసి వివరములు తెలిసికొనవచ్చును.

మరణ వార్త

మా తల్లి కీ. శే. శేషమ్మ గత జులై 15 న స్వర్గస్థురాలైనది. వయస్సు 96 సం.లు. ఈమెకు ఆరుమంది కుమారులు, ఇద్దరు కూతుర్లు కలరు. ఈమెకు మనుమలు, మనుమరాండ్రు, ముని మనుమలు, ముని మనుమరాండ్రు కలసి 74 మందిగల పెద్ద కుటుంబము. పెద్దకర్మ 29—7—66 జరుగును. మొ. సుబ్బయ్య అండ్ బ్రదర్స్, ల్యాండు లార్డు, కరివేన పోస్టు, కర్నూలు జిల్లా.

సాహిత్యఅకాడమీ, ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారిచే ఒక తెలుగు పండితుడు—బి. ఏ. (సంస్కృతం) లేక బి. ఓ. ఎల్. (సంస్కృతము) అర్హతగల ఒకరిని, కలకత్తా యూనివర్శిటీ యందుగాని లేక పూనాలోని దేశభాషల పాఠశాల యందుగాని, పాలి లేక ప్రాకృతభాష సభ్యునిచుటకు నంపబడెదరు. కాలము ఒక యేడాది. నెలకు స్కాలర్ షిప్ రు. 250/— అకాడమీ ఆఫీసులో లభించే నిర్ణీతఫారంలో, అర్హతలుగల వారినుండి, దరఖాస్తులు, శ్రీకలటరీ, కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్—4 వారికి తేది 15—8—66 లోపు పంపుకోవలెను.

(సం) డి. రామానుజరావు. శ్రీకటరీ.

ఆగ్నేయాసియాలో తీవ్ర యుద్ధ ప్రమాదం

ఉథాంట్ హెచ్చరిక: శాంతి సాధనకు మరింత కృషి జరగాలని విజ్ఞప్తి

మాస్కో, జులై 29 :

20 సంవత్సరాల క్రితం ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసింది లగాయితూ మునుపెన్నడూ ఈనాడు కిమ్మునున్నంతి దట్టంగా యుద్ధ మేఘాలు కిమ్మకోలేదని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్న లెనిన్‌గ్రాడ్‌లో హెచ్చరించారు.

లెనిన్‌గ్రాడ్ నగర పాలక మండలి అన్నారు.

అసంఖ్యాక సాయుధ దళాలు జ్వాలక చిన్నాగా ప్రత్యేక తమాల బిళ్లను విడుదల చేస్తూ శ్రీ జాన్సన్ పై విధంగా అన్నారు.

అమెరికా సాయుధ దళాలు జ్వాలక చిన్నాగా ప్రత్యేక తమాల బిళ్లను విడుదల చేస్తూ శ్రీ జాన్సన్ పై విధంగా అన్నారు.

లెనిన్యా ఖాతాలో 10 శాతం పెట్టుబడి న్యయంలో 5 శాతం కోత పెట్టడానికి ఇది వరకే ఆమోదించినందున, అంతకుమించి కూడా పొదుపు పాటించడానికి వీలు ఉన్నదేమో చూడడానికి వివిధ శాఖల బడ్జెట్‌లను సత్వరమే సమీక్షచేయవలసినదిగా ప్రధానమంత్రి మంత్రివర్గ కార్యదర్శి శ్రీ డి.ఎస్. జోషిని ఆదేశించారు.

—:o:—

హెరాల్డ్ విల్సన్ వాషింగ్టన్ రాక

వాషింగ్టన్, జులై 29 : బ్రిటిష్ ప్రధాని పదవిని చేపట్టిన తర్వాత అమెరికాలో నాల్గవసారి పర్యటన నిమిత్తం హెరాల్డ్ విల్సన్ నిన్న రాత్రి లండన్ నుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన రేపు రాత్రి 8—30 గంటలకు అధ్యక్షుడు జాన్సన్‌ను కలుసుకుంటారు. రేపురాత్రి ఇక్కడనుంచి బయలు దేరి అట్లాంటా వెళ్లి కెనడా ప్రధాని పియర్సన్‌తో రెండు గంటలసేపు చర్చించి, తర్వాత లండన్ తిరిగి వెడతారు.

నేటి రాత్రి లండ్రూస్ విమాన స్థావరం వద్ద శ్రీ విల్సన్‌కు అమెరికా విదేశాంగమంత్రి రస్క్ స్వాగతం చెప్పారు.

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ముంపు

వేలాది ఎకరాల భూమిలో నాట్లు ధ్వంసం

హైదరాబాదు, జులై 29 : ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల మూలంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలలో అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. మురుగుపారుదల వసతులు సవ్యంగాలేక పంటపొలాలకు విపరీతమైన నష్టం కలిగింది. ఈ పరిస్థితులలో ఉచితంగా వరి విత్తనాలు, సబ్సిడీఇచ్చి నత్రజని ఎరువులు సరఫరా చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కైకలూరు తాలూకా జలమయం

కైకలూరు తాలూకా కృష్ణాడెల్టాకు చివర ఉండటంవల్ల పంటనీటికి వెనుక, కొల్లేటి ప్రాంతానికి సమీపాన ఉండటంవల్ల ముంపుకు ముందు అవుతోంది. జులై 20 వ తేదీనుంచి వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ నీరు అక్కడ పొంగులోంది. 24 వ తేదీరాత్రి కుండపోతగా కురిసిన వర్షం మూలంగా తాలూకా అంతా సముద్రంలా కనిపిస్తోంది. దీనికితోడు పంట కాలువలు మురుగుకాలువలు కూడా విజృంభిస్తున్నాయి. వరిచేలు నరదలకు నరదనీటిలో మునిగిపోయాయి.

గుంటూరు జిల్లాలో పరిస్థితి

తెనాలి, రేపల్లె, బాపట్ల, తాలూకాలలో చాలాభాగం ముంపుకులోనైనే వేసిన నాట్లు దెబ్బతిన్నాయి. బాపట్ల తాలూకాలో ముఖ్యమైన వారు నల్లమడ. ఈ వాగు పొంగి, నందివల్ల మొగాలోచేరుకు భారీనష్టం కలిగింది. ముఖ్యంగా కొమ్మూరు, గార్లపాడు, పెద్దివారిపాలెం, కొండపాటూరు, కాకునూరు, అప్పాపురం, గరికిపాడు, భట్లుభానుడువారి పాలెం, పల్లూరు గ్రామాలు దెబ్బతిన్నాయి. నిన్నటిదాకా అనావృష్టివలన బాధపడిన రైతులు ఇప్పుడు అతివృష్టిచేత కృంగిపోతున్నారు. వరదనీరు కాకునూరు, కొండపాటూరు గ్రామాలలోని పల్లపుప్రాంతాలలో ప్రవేశించినందువల్ల ఆ గ్రామాల జనం భట్లు భారీచేసి మెరక ప్రాంతాలకు చేరుకుంటున్నారు. పాలుపట్నీ గండ్లుపడి, ఈ ప్రాంతమంతా చూడడానికి భీభత్సంగా ఉన్నది.

నల్లమడ వంతెన ధ్వంసం

పెదనందిపాడుదగ్గర నల్లమడవాగుపై గల వంతెన ఈ 26 వ తేదీన కూలిపోయింది. పర్చూరుపోయే జట్సు ఆ వంతెనను దాటిన వెంటనే ఈ ప్రమాదం సంభవించింది. గత పదునంపత్సరాలనుంచి ఈ వాగుకు వరదలు వస్తున్నా వంతెన పటిష్టంగా నిలబడి వస్తున్నాయి. వరదలాకిడి పల్లగే ఇప్పుడు ఇది కూలిపోయి ఉంటుందని కులుస్తున్నారు. ఈ వంతెన నిర్మించి దాదాపు పదంపత్సరాలు కావస్తున్నది.

తాడేపల్లిగూడెం తాలూకా గ్రామాల దుస్థితి

బోడపాడు మురుగుకాలువకు పొంగువచ్చి మురుగూరు, ఆకుతీగపాడు, కస్పాపేటపాడు, యానాదిపల్లి గ్రామాలలోని సుమారు, వెయ్యి ఎకరాల భూమిలో వరిగాట్లు మునిగిపోయాయి. సుమారు రు. 3 లక్షల నష్టం సంభవించింది. మురుగుపారుదలలో సమస్యాయాలు లేక రైతులు ఏటా ఇలాంటి నష్టానికి గురికావస్తూనే ఉన్నది.

—:o:—

పాక్ లేఖకు వచ్చే వారంలో సమాధానం

విదేశాంగశాఖ ప్రతినిధి వెల్లడి

న్యూఢిల్లీ, జులై 29 : తాష్కెంట్ ప్రకటన అమలును గురించి చర్చించేందుకు అధికారస్థాయిలో సమావేశం జరగాలని భారత్ చేసిన ప్రతిపాదనపై పాకిస్తాన్ పంపిన లేఖకు విదేశాంగశాఖవారు వచ్చేవారంలో సమాధానం పంపగలరని భావించబడుతున్నది.

పాకిస్తాన్ పంపిన లేఖ ఇంకా పరిశీలనలో ఉన్నట్టు అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ప్రతిపాదించబడిన ఈ సమావేశంలో కాశ్మీరు సమస్య పరిష్కారానికి ప్రయోజనకర స్థాన చర్యలు జరగాలని పాక్ లేఖలో పేర్కొనిన అంశంపై వ్యాఖ్యానించడానికి అధికార ప్రతినిధి నిరాకరించారు.

ఉభయదేశాల ప్రతినిధుల మధ్య జరిగే ఈ సమావేశం క్షేమకరంగా జరగాలని భారత్ ప్రతిపాదించింది.

గ్రామీణ విద్యుదీకరణకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు

లోకసభలో డాక్టర్ కె. ఎల్. రావు సూచన

న్యూఢిల్లీ, జులై 29 :

గ్రామీణ విద్యుదీకరణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని, కేంద్రనీటిపారుదల విద్యుచ్ఛక్తిశాఖల సహాయమంత్రి డాక్టర్ కె ఎల్. రావు యివాళ లోక్‌సభలో సూచించారు.

ఎడ్యుకేషనల్ సర్వీసెస్ చట్టాన్ని సవరించే ఈ బిల్లును సభవారు ఆమోదించారు. ఈ బిల్లు సంయుక్త పరిశీలక సంఘానికి పంపాలని శ్రీ ఆనందనంబియార్(కమ్యూ) ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు త్రోసిపుచ్చారు.

ప్రైవేట్ విద్యుత్ సరఫరా సంస్థల ఆర్థిక వ్యవహారాలపై ప్రభుత్వ అజమాయిషీ పటిష్టంచేయటానికి ఈ బిల్లు ఉద్దేశించబడినది.

ఈ బిల్లులోని నిబంధనలు తొలగించడానికి శ్రీ ఎన్. దండేకర్ (స్వతంత్ర) పెట్టిన సవరణలు ప్రతిపాదించారు. శ్రీ దండేకర్ సవరణలన్నిటినీ సభవారు త్రోసిపుచ్చారు. ఒక సవరణను ఆమోదించారు. నిబంధనలలోని కొన్ని పదాలు మార్చవలసియున్నవని ఆ సవరణలో ఉంది.

డాక్టర్ రావు ప్రతిపాదించిన పెట్టిన అధికార సవరణలను సభవారు ఆమోదించారు.

గుత్త వ్యాపార ధోరణి నిరోధానికి చర్యలు

చట్టబద్ధమైన అధికారాలతో శాశ్వత సంఘం ఏర్పాటుకు పథక్ సుముఖత

న్యూఢిల్లీ, జులై 29 :

గుత్త వ్యాపార సంకుచిత ధోరణులను నిరోధించడానికిగాను, గుత్త వ్యాపార వ్యవహారాలను పరిశీలించేందుకు, చట్టబద్ధమైన అధికారాలు గల శాశ్వత సంఘాన్ని నియమించడానికి కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ జి ఎస్ పథక్ సుముఖంగా వున్నట్లు తెలుస్తున్నది

ప్రభుత్వం ఈ సంఘానికి నివేదించిన కేసులపై, దర్యాప్తు చేయడానికి కూడా ఈ సంఘానికి అధికారం ఉండాలని శ్రీపథక్ భావిస్తున్నట్టు తెలియచేస్తున్నారు.

ఇవాళ జరిగిన పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశంలో గుత్త వ్యాపార వ్యవహారాల సంఘం నివేదికను పరిశీలించారు. శ్రీ పథక్ ఈ సమావేశంలో ప్రసంగించారు.

గుత్త వ్యాపారం నిరోధంపై సభ్యులు వివిధప్రతిపాదనలు వ్యక్తపరిచినట్లు తెలుస్తున్నది.

గుత్త వ్యాపార దోరణులను అరికట్టేందుకు శాశ్వత సంఘాన్ని ఏర్పాటుచేయాలని గుత్త వ్యాపార వ్యవహారాల పరిశీలన సంఘం సిఫార్సుచేసిందని శ్రీ పథక్ పేర్కొన్నారు. పరిశ్రమలకు సంబంధించిన సంపద ఏ విధంగా కేంద్రీకృతమవుతున్నదీ ఈ పరిశీలన సంఘం వివరించింది.

ప్రస్తుతం ఈ సంఘంవారు పబ్లిక్ రంగం, పత్రికలు పరిశ్రమలతో సంబంధంలేని వ్యక్తులవద్ద కేంద్రీకరింపబడిన సంపద గురించి దర్యాప్తుచేయలేదు.

ప్రస్తుత చట్టాలకు నిర్దిష్టమైన ప్రయోజనం ఉందని, ప్రభుత్వ విధానాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి వాటిని ఉపయోగించాలని శ్రీ పథక్ అన్నారు. ప్రస్తుత చట్టాల ద్వారా ప్రభుత్వ విధానాలను ఎంతవరకు ముందుకు తీసుకువెళ్లామనే విషయం కొంత అనుభవంపొందిన తర్వాత సమీక్షించుకోవచ్చని ఆయన అన్నారు.

ఈ చర్చలలో పాల్గొన్న శ్రీ కె.డి. మాలవీయ, శ్రీ ఎం.ఎస్. గురుపాదస్వామిగారలు గుత్త వ్యాపారాన్ని నిరోధించడానికి తీవ్ర చర్యలు గైకొనాలని కోరినట్లు తెలుస్తున్నది. గుత్త వ్యాపారంవల్ల ప్రస్తుతం పెద్ద కీడులేదని కొందరు సభ్యులు వాదించారు. ప్రస్తుత తరుణంలో ఉత్పత్తి పెంపొందించడమే గురుతర బాధ్యత అని వారు అన్నారు.

"సుహార్తో, సుకర్ణో విభేదాలు"

మలేసియా వర్గాల వ్యాఖ్య

కౌలాలంపూర్, జులై 28 : ఇండోనేసియా అధ్యక్షుడు సుకర్ణో మలేసియాపై అగ్రహం వెళ్లగక్కుతూ చేసిన ప్రసంగం ఆయనకు జనరల్ సుహార్తోకు మధ్యగల బేధాభిప్రాయాలను సూచిస్తున్నదని మలేసియా అధికారవర్గాలవారు నేడు వ్యాఖ్యానించారు.

"ప్రెసిడెంటు సుకర్ణో అధికారాలు తొలగించబడిన సంఘటనలద్వారా ఆయన చేసిన ప్రకటనలో యదార్థం ఏమిటో తెలుసుకోటం కష్టం" అని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ప్రధానమంత్రి టుంకు అబ్దుల్ రహమాన్, సుకర్ణో ప్రకటన పూర్తిపాటం పరిశీలిస్తున్నారని, ఇప్పుడేమీ వ్యాఖ్యానించదలచలేదనీ ప్రధానమంత్రి కార్యాలయ అధికారి ఒకరు తెలియజేశారు.

జనరల్ సుహార్తో సోమవారంరాత్రి చేసిన ప్రకటనలో ప్రధానమంత్రి విధుల రద్దుచేయబడినవని పేర్కొన్నారనీ, (తానే ఇంకా ప్రధానమంత్రిని) ప్రెసిడెంటు సుకర్ణో చేసిన ప్రకటన దానికి విరుద్ధంగా వుందనీ ఆయన అన్నారు.

అణ్వస్త్ర ప్రేలుడుకు భారత్ సిద్ధంగా ఉన్నదట

పాక్ దుష్ప్రచారం : ఢిల్లీలో అధికార ప్రతినిధి ఖండన

న్యూఢిల్లీ, జులై 29: భారతదేశం త్వరలో బహుశా 30 రోజులలో ఒక అణ్వాయుధాన్ని ప్రయోగించగలదని కెనడాకు పాకిస్తాన్ తెలియజేసినట్లు ఒక విదేశ పత్రికలో వెలువడిన వార్తను ఇక్కడి అధికారవర్గాలవారు హాస్యాస్పదంగా తీసుకున్నారు.

ఒక కెనడా పత్రికలో ప్రచురితమైన దానినిబట్టి, పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం ఇటీవల రావల్పిండిలోని తాత్కాలిక కెనడా హైకమీషనర్‌ను పిలిపించి, కెనడా సహకారంతో భారతదేశం నిర్మించిన ట్రాంబేరియాక్టర్ సుండి తయారుచేసిన ప్లుటోనియంతో అణ్వాయుధాన్ని ప్రేల్చడానికి భారతదేశం సిద్ధంగా ఉన్నదని తెలియజేసింది.

ఈ వార్తను అధికార ప్రతినిధి దృష్టికి లేగా, పాకిస్తాన్ ఆలోచన నిరాధారమైనదనీ, అది కేవలము భ్రాంతియేనని వ్యాఖ్యానించారు.

అణ్వస్త్రాల తయారీపై భారత విధానం హామారేదనికూడ ఆయన స్పష్టంచేశారు.

పాక్ వార్త : కెనడా ఖండన

అట్టావా : భారతదేశం అణ్వస్త్రాన్ని ప్రేల్చడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పడానికి తమవద్ద ఆధారం ఏదీలేదని కెనడా విదేశాంగ శాఖ ప్రతినిధి చెప్పారు.

కెనడా హైకమీషనర్‌కు పాకిస్తాన్ ఈ విషయమై ఇటీవల తెలియజేసినట్లు 'టొరంటోగ్లోబ్' 'మెయిల్' పత్రికలు ప్రచురించిన న్యూఢిల్లీ వార్తలపై ఆయన వ్యాఖ్యానించారు.

—:o:—

నైజీరియాలో తిరుగుబాటు

సైనికులచే బ్రిగేడియర్ బందీ

లాగోస్, జులై 29 : నైజీరియా నైరుతిలో నేడు తిరుగుబాటు జరిగింది. తిరుగుబాటు జరిపిన సైనికులు, నైజీరియా నాయకుడు మేజర్ జనరల్ జాన్సన్ అగ్విబి—బ్రిగేడియర్‌ని బందీ చేశారు.

పశ్చిమ నైజీరియాలోని ఇబడాన్‌లో ఆయనను నిర్బంధంలో వుంచారని విశ్వసనీయవర్గాలవారు చెప్పారు. ఆ తర్వాత ఆయన పరిస్థితి ఎలా పరిణమిస్తుందో తెలియరావటం లేదు.

పశ్చిమరాష్ట్రాల గవర్నర్ లెఫ్టినెంట్‌కల్నల్ ఫాగ్యుంబాని కూడా తిరుగుబాటుదారులు బందీచేశారు.

రాజధానీనగరానికి 14 మైళ్లు దెలుపం నున్న నైజీరియా విమానాశ్రయంవద్ద నేటి సాయంత్రంవరకూ తీవ్రపోరాటం సాగుతూనే వున్నది.

—:o:—

అధికార భాషా చట్టం సవరణ

న్యూఢిల్లీ, జులై 29 : అధికారభాష విషయంలో నెహ్రూ ఇచ్చిన హామీనను చట్టబద్ధం చేసేందుకు, 1963 అధికారభాషా చట్టాన్ని సవరించే బిల్లును సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వం ప్రతిపాదిస్తుందనీ, అంటే ఈ పని రాజ్యసభ ప్రస్తుత సమావేశంలో మాత్రం జరగదనీ నేడు రాజ్యసభలో శ్రీ ఆర్. టి. పార్థసారథి ప్రశ్నకు సమాధానం ఇస్తూ దేశీయాంగమంత్రి శ్రీ నందా చెప్పారు.

సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా అలహాబాద్ ప్రధాన న్యాయమూర్తి

న్యూఢిల్లీ, జులై 29 : అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ వానీష్ణ భార్గవను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా రాష్ట్రపతి నియమించారు.

ఢిల్లీ పరిసర రాష్ట్రాలలో స్త్రీల అపహరణ

ఇద్దరు స్త్రీలతో సహా 6 గురి అరెస్టు

న్యూఢిల్లీ, జులై 28 : రాజధాని ప్రధాన కేంద్రంగా చేసుకుని స్త్రీల అపహరణ సాగిస్తున్న నేరస్థుల ముఠా ఒకటి బయల్పడింది. ఇంతవరకు ఆరుగురు అరెస్టయారు. వీరిలో ఇద్దరు స్త్రీలుకూడా ఉన్నారు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ బి.బి. బెనర్జీ ఈ నేరస్థుల ముఠామునుంచి ఒక బాలికను విముక్తిచేయటం జరిగిందనీ, ఇతర బాలికల విషయమై దర్యాప్తులు జరుగుతున్నవని పేర్కొన్నారు.

ఈ ముఠాలో పంజాబ్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లలోను కొన్ని ఇతర రాష్ట్రముల లోను తమ చర్యలను సాగిస్తున్నారని చెప్పారు.

ఈ విషయంలో దర్యాప్తుల వివరాలు వెల్లడించటం సబబుకాదని ఆయన అన్నారు.

ఇంతవరకు జరిగిన దర్యాప్తుల ఆధారంగా, ఈ ముఠా బాలికలను అపహరించి వివిధ స్థలాలలో విక్రయిస్తున్నట్టు స్పష్టముగా తెలుస్తున్నదన్నారు.

కార్మిక మహాసభలో తీవ్ర వాగ్వివాదాలు

జగ్‌జీవన్‌రామ్, తాతా ఘర్షణ

న్యూఢిల్లీ, జులై 29 : భారతీయ కార్మిక మహాసభ తొలి సమావేశంలో నేడు కేంద్ర కార్మికమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు, యజమానుల ప్రతినిధులకు మధ్య పారిశ్రామిక వివాదాల చట్టానికి ప్రభుత్వం ప్రతిపాదించిన సవరణపై తీవ్రవాగ్వివాదం జరిగింది.

ఇదివరలో జరిగిన కార్మిక మహాసభలో గైకొన్న ఏకగ్రీవ నిర్ణయం ప్రకారం, ఉద్యోగుల బర్తరఫ్‌ను గురించి దర్యాప్తు జరపటానికి ట్రిబ్యునల్‌కు అధికారమిస్తూ పారిశ్రామిక వివాదాల చట్టాన్ని సవరించవలసి వుంది.

సవరణ విషయంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నమాటనుంచి జారుకుంటున్నారని, యజమానుల ప్రతినిధులైన శ్రీ నావల్ తాతా, ఎస్. ఎస్. భట్ ఆరోపించగా, "మాట తప్పుతున్నానని నేను అంగీకరించను. మీ అభ్యంతరాన్ని విస్మరించటమే ప్రస్తుతం పరిష్కార మార్గం" అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ కోపంగా కేకలు వేశారు.

పారిశ్రామిక వివాదాలచట్టం సవరించాలన్నది ఏకపక్ష నిర్ణయమనీ, యజమానులు దీనికి యింతకోతో ప్రమేయం లేదనీ శ్రీ భట్ అన్నారు.

ఇదివరలో జరిగిన మహాసభలో సవరణపై ఏకగ్రీవ

గంటల పంచాంగం

శ్రీవరాభవనామ సం. ఆషాఢమాసం త్రయోదశి

1966 సం. జూలై 30 శనివారం అది. త్రయోదశి : ప. 11.47, పూషా: తె. 2.7, వర్జ్యం: 10.42 మొదలు 12.25 వరకు.

1966 సం. జూలై 31 ఆదివారం అది. చతుర్దశి : ప. 1.1, ఉషా: తె. 4.11 వర్జ్యం: ప. 10.48 మొదలు 12.23 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
కరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీవరాభవనామ సం. ఆషాఢమాసం త్రయోదశి
శనివారం

భారత్-అమెరికా ఫౌండేషన్

భారత్ అమెరికా ఫౌండేషన్ ప్రతిపాదనను ప్రస్తుతానికి అమెరికా వదలుకొన్నది ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షభవన ప్రతినిధి ధృవపరచారు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ అమెరికాకు వెళ్ళిన సందర్భంలో అధ్యక్షుడు శ్రీ జాన్సన్ ఈ ఫౌండేషన్ ప్రతిపాదన చేశారు పి యల్ 480 పరకుల అమ్మకం వలన అమెరికా రాయబారి కార్యాలయం వాటా క్రింద కేటాయించబడుతూ వస్తున్న మొత్తాలను వినియోగం చేయడానికి గాను ఆయన ఈ ప్రతిపాదన చేశారు. భారత ప్రభుత్వం ఇందుకు ఎటువంటి వ్యాఖ్యాన భావాన్ని వ్యక్తం చేసి వుండలేదు.

కాని కాంగ్రెస్‌లో "అతివాదుల" మని చెప్పుకుంటున్న కొందరు, కమ్యూనిస్టులు ఈ ఫౌండేషన్ ప్రతిపాదనను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఈ ప్రతిపాదనలో వీరు ఏవో ఘోరాలను దర్శిస్తూ వచ్చారు ఈ ఫౌండేషన్‌ను అమెరికా తన సొంతి ప్రయోజనాలకు వినియోగించుకుంటున్నదని, తన రాజకీయ ప్రయోజనాలను ఈ ప్రతిపాదనద్వారా సాధించుకొంటుందని అరోపణలు చేయడం మొదలు పెట్టారు

దేశంలో కమ్యూనిస్టుల, తిదితరుల అరోపణలను నమ్మినవారు ఎంతో మంది వుండడం ముఖ్యంగా కమ్యూనిస్టులు వున్నారంటే వారి తలలు వారివి కావు. ఎవరి ఆలోచనలో వీరిలో వాదారంభం చేస్తూ వుంటాయి. కాని దేశంలో ఎన్నికలు దగ్గరకు వస్తున్నందువల్ల, ఈ ఫౌండేషన్ వ్యవహారం ఎన్నికలసమస్యకాలప్రమాదం వుంది. ఇది ఇట్లా జరగవచ్చునే దృష్టితోనే అమెరికా ఇప్పుడు ఈ రకమైన నిర్ణయానికి వచ్చింది.

ఇందువల్ల అమెరికాకు ఏ విధమైన నష్టము వుండదు నష్టముగానీ కష్టము గానీ భారత దేశానికే భారత దేశంలో సాంకేతిక విద్యాభివృద్ధిని కాంక్షించి శ్రీ జాన్సన్ ఈ ఆలోచన తల పెట్టారు ఇటువంటి ప్రతిపాదనల నేటునీషియా మొదలయిన కొన్ని దేశాలలో అమలుపరచబోతున్నారు ఆ దేశాలకు లేని భయం మనకు ఎందుకో అవగతం కాకుండా వుంది. దీనికి ఉపయోగించుకుంటే బద్ధవైముఖ్యంతో వ్యవహరించి వారి విమర్శలను ఎదుర్కొని ఒక మంచి ప్రతిపాదనను వాయిదా వెయ్యటంకూడా ఎద్దతిగా కన్పించడంలేదు ఈ ప్రతిపాదనలో దోషం ఏమీ లేదని భారత ప్రభుత్వం భావిస్తున్నప్పుడు, ఈ వాయిదా అనవసరం. అంతకీ ఈ వాయిదా నిర్ణయం భారత ప్రభుత్వం అభ్యర్థన వలన జరిగిందో, లేక అనుకోకా ప్రభుత్వమే స్వయంగా ఆలోచించో విదితం కావడంలేదు. ఇకనేళ ఇది భారత ప్రభుత్వం వారి అభ్యర్థనను పురస్కరించుకొని కినుక జరిగివుంటే. అప్పుడు భారత ప్రభుత్వం తన యందు తనకే విశ్వాసం లేని స్థితిలో వ్యవహరిస్తున్నట్లు చెప్పక తప్పదు

కామరాజ్ రష్యాయాత్ర

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ రష్యాయాత్ర కొనసాగుతున్నది. ఆయనను ఈ యాత్ర చేయరాదని ఎవ్వరూ అనరు అయితే వీని ప్రయోజనం ఏమిటో మాత్రం అర్థం కాకుండా వుంది ప్రభుత్వాధినేతలు, జిల్లాధి నేతలు ఇటువంటి యాత్రలు సాగించడంలో అర్థం వుంది అట్టి వాటివలన ఉభయ దేశాల సంబంధాలు బాగుపడటం సంభవం అవుతూ వుంటుంది కాని ఒక దేశంలో ఒకానొక పార్టీ యొక్క-ఆ పార్టీ పెద్దపార్టీయే కావచ్చు-అగ్రనాధిపతి ఇటువంటి యాత్రలకు దిగిన సందర్భాలు అట్టే గోచరించవు. ముఖ్యంగా సోవియట్ రష్యా అటువంటి వారిని ఆహ్వానించిన జాడకూడా కన్పించదు కాని ఇప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడు రష్యాకు వెళ్ళడం, వెళ్ళి రష్యన్ విప్లవం మొదలయిన వానిని అభినందించడం విచిత్రంగా కన్పిస్తూ వుంది అన్నంటి కన్నా విచిత్రమయింది ఇప్పుడు దేశంలో మితభాషి అయిన శ్రీ కామరాజు రష్యాలో అతిభాషి కావడం

రష్యా విప్లవం గొప్పదికాదని ఎవ్వరూ అనరు. కాని ఆ విప్లవం భారత దేశం స్వాతంత్ర్య పోరాటానికి ఉద్దీపనని ఇచ్చిందనటం పట్టి అతిశయోక్తి. ఎందుచేతనంటే. లెనిన్ సాగించిన పోరాటానికి గాంధీ సాగించిన పోరాటానికి ఏమీ సంబంధం లేదు. పైగా గాంధీకి కమ్యూనిస్టులు "ప్రథమ విరోధి" గా భావించి వ్యవహరించారు ఇటువంటి సందర్భంలో శ్రీ కామరాజ్ చెబుతున్న మాటలు మర్యాదస్తులు కావచ్చు కాని, చరిత్రకు సంబంధించిన సత్యాలు కావు

జిల్లా పరిషత్ ఉద్యోగాలు పొందడానికి అవస్థలు

— కృష్ణా జిల్లా స్థితి

(స్వకీయ విశేషం)

బందరు, జూలై 28 : ఈమధ్యనే కృష్ణా జిల్లా పరిషత్‌లో ఖాళీ వున్న ఉద్యోగాల భర్తీ కోసం చేసిన దరఖాస్తులు ప్రకటనలో నందలోపాల వల్ల అభ్యర్థులకు హెచ్చరికలు జారీ అయినాయి.

దరఖాస్తు చేసిన వారంతా అయా చోటులో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కూడా ఆ ప్రకటనలో పేర్కొనటం వల్ల అభ్యర్థులను అనేక యిబ్బందులకు గురిచేశారు. వీరు చేసిన ప్రకటనలో లోపల జిల్లాల వారు దరఖాస్తు చేయరాదనే షరతు లేదా లేదనుకు, గుడివాడ, శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు కూడా దరఖాస్తు పెట్టుకుని, జూలై 20, 21వ తేదీలలో జరిగిన ఇంటర్వ్యూకు బందరు వచ్చిన యితర జిల్లాల వారిని కారణంగా హాయ్యర్, సెకండరీ గ్రేడ్ టీచర్లకు తీసుకోవటం జరగలేదు. ఈ విషయం వారి దరఖాస్తులు చేరేటప్పుడైనా అయా జిల్లాల అభ్యర్థులకు పరిషత్ తెలియ జేస్తే వారు ఎంతో అతలో ప్రయాస పడే అవ్చేవారు కాదు.

లోగడ దరఖాస్తు చేసుకున్న వారికి అయా తేదీలలో ఇంటర్వ్యూలకు రావలసినదిగా ఒక కార్డు పంపేవారు. దీని వలన అర్హులైన వారే రావటానికి వీలుండేదిగాని ఈ సంవత్సరం దరఖాస్తు చేసినవారంతా ఇంటర్వ్యూలకు రావలసినదిగా మొదటి ప్రకటనలో పేర్కొనటం వలన వచ్చిన వారిలో యోగ్యత పూర్తిగా లేదని, ఇంటర్వ్యూల నిరాకరించటం, షెడ్యూలు జాబితాకు చెందిన వారు దరఖాస్తు రుసుం చెల్లించ వలసిన అవసరం లేక పోయినా, తమకు తాము పండి సర్టిఫికేట్లు తేలేదని ఇంటర్వ్యూలు యివ్వక పోవటం జరిగింది.

దరఖాస్తులన్నీ ఒకనాడే పరిశీలించి ఇంటర్వ్యూలు కావని అందరికీ తెలిసిన విషయమే అయినా తొలి ప్రకటనలో పేర్కొన్న తేదీలకే అభ్యర్థులు రావాలని ఉండటం వలన, అభ్యర్థులు, యిందులో పురుషులు, యువకులు, యువతులు, పసిపిల్లలు తమ సంరక్షకులతో సహా పరిషత్ ఆవరణలో వర్షపు జల్లుల్లో చెట్ల పంచన పడిగాపులు పడి ఉండటం, యిందులో నిరుపేదలైన వారు ఆ చెట్ల క్రిందనే వంటలు కూడా వండుకుని తిని తమ వంతు పిలుపుకు ఆసక్తితో ఎదురు చూడటం హృదయ విదారకంగా ఉన్నది. అభ్యర్థులతో పాటు వచ్చిన సంరక్షకులతో సహా సుమారు 5 వేల వరకు ఉన్నారంటే ఆశ్చర్యం లేదు— ఏ నాడు బందరు పట్టణమే తెలియని వారు కూడా ఉద్యోగాల ఆశతో వచ్చారు. ఈ రెండు రోజులు సత్రములోనూ, వసతి గృహాలలోనూ గదులు కాళీలేవు, సిటీ బస్సులు రిక్షాలకు రద్దీ వలన సరి,పరిషత్ ఆవరణలోని కాఫీ కాంటీన్‌లో కాఫీపేరుతో ఏవో కాసిని వేడినీళ్లిచ్చి లాభాలు గడించారు.

ఈ పరిషత్‌లో ఉద్యోగాలు భర్తీ రాబోవు ఎన్నికలకు ముందుగా రావటంలో జిల్లాలోని అయా ప్రాంతములోని పార్టీల నాయకులు తమ అనుయాయులు కిస్పించాలని తిరిగిన తీరు, తెలిసిన వారికి మరింత బాధ కల్గిస్తుంది. లాపేక్షే ఉద్యోగం యిప్పిస్తా పని ఆశపెట్టినందుకు ఒక నాయకునికి ఇంటర్వ్యూకు అయిదు రోజుల ముందు నుంచే టాప్సీ మాట్లాడి పెట్టాడట ఒక అభ్యర్థి. వోపక్క ఇంటర్వ్యూలు జరుగుతుండగానే, ప్రజా నాయకులున్న కార్లు రాకపోకలు జోరుగా సాగుతుండటం కూడా బాగా జరిగింది.

లోగడ సెకండరీ, హాయ్యర్ గ్రేడ్‌టీచర్ల ట్రయినింగ్ సీట్లకు కూడా యింటర్వ్యూల రూపంగం ఉన్నా దాని వలన ఉపయోగం లేదని ప్రభుత్వం సరిగ్గా విరమించినా, ఎందుచేతనో స్థానిక సంస్థల విషయంలో యింకా పాత పద్ధతి పాటించటం విమర్శకు గురికాబడుతున్నది.

మొత్తం మీద ఈ ఏడాది కృష్ణా జిల్లా పరిషత్ ఈ ఉద్యోగాలకు చేసిన ప్రకటనలో లోపాలు, ఇంటర్వ్యూలను ప్రత్యేకంగా కార్డులు జారీ చేయక పోవటం, లాంటి లోపాల వల్ల కరువు రోజుల్లో సామాన్య కుటుంబాలకు చెందిన వారిలో చాలా మంది వ్యయ ప్రయాసలకు గురి కావటం జరిగింది. అర్హులైన వారు, అనర్హులైనవారు ఎవరైనదీ ఇంటర్వ్యూకు వచ్చే నాటివరకు బయటపెట్టక పోవటం పెద్ద అన్యాయం— ఈ అన్యాయాలకు గురి కాబడ్డ వారు ఏటికలో అనర్హులుగా ప్రకటించిన వారిలో 661 మంది ఉన్నారు. మొత్తం పోస్టులు 564, వచ్చిన దరఖాస్తులు 3090, అర్హత లేనివి 469 పోను ఇంటర్వ్యూకు ఎన్నిక చేసిన దరఖాస్తులు 2621.

కాలేజీ అధ్యాపకుల విద్యార్థులపై దాడి

రొడీషియా పోలీసుల చర్య

సాలిస్‌బరీ, జూలై 27 : వివిధ జాతులవారు విద్యాభ్యాసం చేసే రొడీషియా విశ్వవిద్యాలయం కళాశాలపై నేడు ఉదయం పోలీసులు దాడి జరిపి తొమ్మిది మంది యూరోపియన్ అధ్యాపకులను, 9 మంది ఆఫ్రికన్ విద్యార్థులను నిర్బంధించారు.

నిర్బంధితులను సాలిస్బరీ ప్రధాన పోలీసు కార్యాలయానికి రీసుకువెళ్ళి వారిపై కేసులు పెట్టారని తెలుస్తున్నది.

బి యెక్ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జులై 29: ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యక్షుడు ఏప్రిల్‌లో జరిగిన బి. యెక్ (కెమికల్ ఇంజనీరింగ్) పరీక్షలో ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

పార్ట్ II ఎ

(4 వ సెమిస్టరు పరీక్ష)

పరీక్ష పూర్తిగా ఉత్తీర్ణులైనవారు : 187 88 89 92 93 94 95 96 97 98 99 200 01 02 03 04 05 06 08 09 11 14 15 17 19 21 22 23—ఎ 25 26 27 28—ఎ 31 32 మరియు 34.

థ్రెర్మోడైనమిక్స్, స్టాయ్‌కియోమెట్రీ సబ్జెక్టులలో ఉత్తీర్ణులైనవారు : 191 223 24 28 29 33.

మాథమాటిక్స్ VII తప్పతతిమ్మా సబ్జెక్టులలోఉత్తీర్ణులైనవారు : 207 12 20

మాథమాటిక్స్ Vii థర్మో డైనమిక్స్ స్టాయిక్యోమెట్రీ తప్ప తతిమ్మా సబ్జెక్టులలో ఉత్తీర్ణులు : 216.

స్టాయిక్యో మెట్రీ తప్పతతిమ్మా సబ్జెక్టులలో ఉత్తీర్ణులు: 210

ఈ నెంబరు ఫలితం తర్వాత ప్రకటించబడును : 230.

వైద్య లో డిప్లొమా

జనరల్ మెడిసిన్‌లో డిప్లొమా పరీక్షలో ఈ దిగువ నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు : 287 290.

లండన్ కోర్టులో ఘనా మాజీమంత్రికి కేసు

లండన్, జూలై 27: విధులను దుర్వినియోగం చేశాడనే ఘనా ప్రభుత్వం ఆరోపించిన మాజీమంత్రి క్వేసీఆర్యాను ఆగస్టు నాల్గవతేదీవరకు 500 పౌనుల హామీపై రిమాండ్‌కు పంపారు.

ప్రజానురంజకుడు ప్రతిభాశాలి

"అంత ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తికి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పేదవారితోను, సామాన్యులతోను కలిసివుంటారు. వారియెడ ఆయన ఎంతో శ్రద్ధ కనబరుస్తారు. ఆయనను తమ మిత్రులుగా మార్గదర్శిగా పేదవారు భావిస్తారు. రాష్ట్రానికి, దేశానికి సేవచేయటానికి ఆయనకు భగవంతుడు దీర్ఘాయుస్సు ప్రసాదించుగాక" అని ప్రభుత్వం ప్రచురించే పత్రిక ఆంధ్ర ప్రదేశ్ మాసపత్రిక పేర్కొన్నది

ఆ పత్రిక యింకా యిలా వ్రాసింది:

జూలై 28 వ తేదీకి శ్రీ బ్రహ్మానందరెడ్డి 58 వ సంవత్సరంలో అడుగుపెట్టారు. గత రెండుపూర్ల సంవత్సరాలుగా ఆయన రాష్ట్రంలో అత్యున్నత పదవిలో ఉన్నారు. అంతకు ముందు 1956 నుండి ఆయన రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. మంత్రిగా ఆయన అనేక ప్రముఖ శాఖలను అత్యంత సమర్థనీయంగా నిర్వహించారు. ఆయన నిర్వహించిన శాఖలలో అర్థికశాఖ అతిముఖ్యమైనది. అర్థికశాఖ నిర్వహించిన ఆరు సంవత్సరాలలోను ఆయన రాష్ట్ర ఆదాయాన్ని 68 కోట్లనుండి 143 కోట్ల రూపాయలకు పెంపుచేశారు. రాష్ట్ర పరిపాలనను పటిష్టం చేసిన పరిపాలనా దక్షుడుగాఆయనదేశవ్యాప్తంగాఎన్నికెక్కారు."

"శాసనసభా కార్యక్రమంలో కూడా ఆయన వన్నెకెక్కారు. పార్లమెంటరీసాంప్రదాయాలలో విశిష్టమైన వ్యక్తిగా పేరు గడించారు."

"అన్ని వర్గాల వారి భావాలకు ప్రాధాన్యత యివ్వటం ఆయనలో ఒక విశేషం. సౌర్యమైనంత వరకు అందరి భావాలను ఆయన ఆచరణలోకి తీసుకొంటారు. తమ భావాలే ఇతరులు ఆమోదించాలనే మొండి పట్టుదల ఆయనలో కానరాదు.

"ఆంధ్రప్రదేశ్ అంటే మన స్ఫూర్తిగా, గాంధంగా ప్రేమించే వ్యక్తి మన ముఖ్యమంత్రి. అపరమైతే రాష్ట్ర శ్రేయస్సుకై ఏ విషయాన్నైనా కేంద్రంచే ఆమోదింప చేయటానికి ముఖ్యమంత్రి విశిష్టమైన కృషి చేస్తారు.

"ఆయన పలిపిన కృషి వలనే, ఆర్థిక రంగంలో ప్రాంతీయ అసమానతతొలగించటానికై రాష్ట్రంలో యితోధికంగా పరిశ్రమలు స్థాపించే ఆవశ్యకత గలదని కేంద్రం గుర్తించింది."

"శ్రీశైలం, పోచంపాడు, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణ విషయమై ఆయన చేసిన కృషి జగద్విదితం. ఆయన చేసిన కృషి వలనే గత రెండు మూడు సంవత్సరాలలోను నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు యితోధిక ఆర్థిక సహాయం అభించింది. విశాఖపట్నంలో 5 టక్కు కర్మాగారం ఏర్పాటు చేయించాలని ఆయన చేసిన ప్రయత్నం అందరికీ తెలిసినదే. ఎన్నో అవాంతరాలు నిర్వచకపోతే యీపాటికే యీ కర్మాగారం విశాఖలో స్థాపించబడి ఉండేది విశాఖలో టక్కు కర్మాగారం విషయమై శాసన సభ చేసిన ఏకగ్రీవ తీర్మానం ఆయన కృషికి మరింత ప్రోత్సాహం చేయగలదు." మోహన్.

"గోదావరిపై రైలు రోడ్డు వంతెన నిర్మించాలనీ, కొత్త రైల్వే మండలం ఏర్పాటు చేయాలనీచేయబడినతీర్మానాలు ముఖ్యమంత్రి కిరీటంలో ప్రవేశించే మరో రెండు రత్నాలు. 20 కోట్ల రూపాయల ఖర్చుతో డెల్టా ప్రాంతంలో డ్రైనేజి పథకాలు అమలు చేయటానికై ఆయన చేస్తున్న ప్రయత్నం సఫలీకృతం అయినట్లయితే అనేక వేల ఎకరాలలో పంట నాశనం కాకుండా రక్షించబడుతుయేగాక ప్రస్తుతం దేశంలో ఏర్పడివున్న ఆహార కొరతను తొలగించటానికి ఎంతగానో తోడ్పడనుంది. గోదావరి బరాజుకు త్వరలో శంకుస్థాపన జరిగి తద్వారా డెల్టా ప్రాంతానికి నీటి పారుదల సౌకర్యం ఏర్పడుతుంది."

"హృదయాంతరాలలో ఆయనకు ఆంధ్ర ప్రదేశ్ అంటే అత్యంతాభిమానం పుట్టినప్పటికీ ఆయన జాతీయాభిమాని. సంకుచిత అభిప్రాయాల ఆయనకు లేవు."

"భారత్—పాకిస్తాన్ సమర సమయంలో ఆయన కృషి, భాషా సమస్యపై ఆయన వైఖరి అత్యున్నత స్థాయిలోని వారిచే ప్రశంసలు అందుకొన్నది."

"దక్షిణ ప్రాంతంలోని మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు మహారాష్ట్రలలో న్యాయ నివారణకై శాశ్వత చర్యలు తీసుకొనాలన్న ఆయన ప్రతిపాదనను కేంద్రం సానుభూతితో పరిశీలిస్తున్నది. ఈ నాలుగురాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ప్రతిపాదించిన అంశాలను ఆమోదించినట్లయితే ఈ ప్రాంతంలో భాషా కాటకం అదుగుపెట్టజాలదు.'

"నెంపరి జీతాలు తెచ్చుకొనేవారికి సబ్సిడీ పథకంకింద వినియదారుల సహకార విక్రయశాలల పథకాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి రూపొందించారు. అయితేకొన్ని కారణాలవలన దానిని అమలు చేయలేదు. పెరుగుతున్న ధరలను అదుపులో పెట్టటానికి జీతాలు పెంచటం మార్గంకాదనీ, ధరలను అదుపులో పెట్టటనే మార్గమని ఇప్పుడు అందరు తెలుసుకొన్నారు. దీనిని మొదట ప్రవచించి ప్రచారం చేసిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కింది. తత్ఫలితంగా దేశ వ్యాప్తంగా వివిధ వస్తువుల విక్రయశాలలు ఏర్పాటవుతున్నాయి."

దక్షిణ వియత్నాం ప్రధాని సూచనకు ఆస్ట్రేలియాతిరస్కృతి

కాన్‌బెర్రా, జూలై 29 : మిత్ర రాజ్యాల సేనలు ఉత్తర వియత్నాంపై దాడి జరపాలని దక్షిణ వియత్నాం ప్రధాని సూచన్ కాంగ్ చేసిన సూచనను వ్యతిరేకిస్తూ ఆస్ట్రేలియా కూడా ఏకీభవించింది.

ప్రధాని తన సొంత అధికారంతో ఆ సూచన చేశారని ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పాల్ హాస్లన్ అన్నారు.

58వ జయంతి సందర్భంగా

ముఖ్యమంత్రికి ప్రజల, ప్రజాప్రతినిధుల శుభాకాంక్షలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 29 : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి జన్మదినోత్సవ సందర్భమున ఈవేళ కూడా అనేక వందల మంది ఆయనను అనంద నిలయంలో కలుసుకుని అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ వేళ శాసనమండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎస్. అనంతరామన్, తిరుపతి దేవస్థానం, ధర్మ కర్తల సంఘం అధ్యక్షుడు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు, అనేక మంది అధికారులు, అనధికారులు, శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు వారిని అభినందించి, వారికి పుష్పమాలలు సమర్పించారు.

నిన్న రాత్రి ప్రొద్దు పోయిన దాకా కూడా అనేక మంది ముఖ్యమంత్రిని సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలిపి పుష్పమాలలు సమర్పించారు. బేగంపేట విమానాశ్రయంలోనూ, తరువాత ముఖ్యమంత్రి బస అనందనిలయంలోనూ, కూడా అక్కడ చేరిన అభిమానులు, మిత్రులు ముఖ్యమంత్రికి పుష్పమాలలు సమర్పించడంలో ఆహవహమిక చూపి, పోటా పోటీలో పుష్పమాలలు సమర్పించారు.

నిన్న మధ్యాహ్నం 3—20 గంటలకు రావలసిన విమానం రాత్రి 9—10 గంటలకు విమానాశ్రయానికి వచ్చింది. జోరున వర్షం కురుస్తున్నా లెక్క చేయక అనేక సంస్థల ప్రతినిధులు విమానాశ్రయానికి వచ్చి ముఖ్యమంత్రికి దండలు సమర్పించారు.

ఒక అభిమాని పాండురంగ విఠల్ చిత్రాన్ని ముఖ్యమంత్రికి బహూకరించారు. విమానాశ్రయంలో ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ వి. బి. రాజు, మంత్రులు శ్రీయుతులు లోటరామస్వామి, తానేటి రాఘవులు, బి. వి. గురుమూర్తి, ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ శీలం సిద్దారెడ్డి, మేయర్ శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి, శ్రీయుతులు జి. చంద్రశేఖరం, పైడి నరసింహ అప్పారావు, షుక్కూర్, టి. అంజయ్య, కాకాని వెంకటరత్నం, బొప్పన పాపమంత్రావు, అల్లూరి బాపినీడు, గోకరాజు రంగరాజు, ఎం. ఎం. పాషమ్, ప్రభృతులు అనేక మంది ముఖ్యమంత్రికి పుష్పమాలలు సమర్పించారు. తరువాత ముఖ్యమంత్రి ఆనంద నిలయం చేరగానే అనేక వందల మంది "బ్రహ్మానందరెడ్డికి జై" అనే నినాదాలతో జయజయ ధ్వానాలు చేశారు. మంత్రి శ్రీ శివరామప్రసాద్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, శ్రీ జె. వి. నరసింగరావు, శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ ఎం. అనందం వ్యాయశాఖ కార్యదర్శి శ్రీ డి. సూర్యనారాయణస్వామి, శాసన సభ కార్యదర్శి శ్రీ జి. వి. చౌధురి, వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ టి. ఎస్. శాస్త్రి, సర్వీస్ కమిషన్ సభ్యుడు శ్రీ శంకరబీ, శ్రీమతి కనుకుమారి ప్రభృతులు అనేక మంది పుష్పమాలలు సమర్పించారు. చాలా కార్మిక సంఘాల ప్రతినిధులు, శ్రీ జి. వెంకటస్వామి, శ్రీ కొండాక్షన్ జస్టిస్ బాపూజీ ముఖ్యమంత్రికి పుష్పమాలలు సమర్పించారు.

ఏకు చాత్రాలు అయిందని ముఖ్యమంత్రిని అనగా, ఆయన ఇలా అన్నారు: "ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మాకిస్తున్న బలమే మా బలం. మా ఎడ వారు చూపిస్తున్న అప్యాయానురాగాదరాలకు ఏ విధంగా కృతజ్ఞత చెప్పగలం. ఇంతకన్నా ఆనందమేమంటుంది ?ఇతోధికంగా ప్రజాసేవచేయడానికిఆ పరమేశ్వరి, పరమేశ్వరుడు నాకు తగిన శక్తియుక్తులు ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను."

క్రితంరోజున చిదంబరంలో శ్రీ చిదంబరేశ్వరుని తనివితీర అర్చించామని, నిన్న ఉదయం తిరుపతి యూరులో త్రిపురసుందరీ దేవిని అర్చించామని, తమ మనస్సుకు ఈ అర్చనాదికములు ఆనందాన్నిచ్చాయని తెలియ జేశారు. ముఖ్యమంత్రి కొంత సేపు తమ ఇంటి మందు లంబాడీ నృత్యాన్ని తిలకించారు. వారిని యదోచితంగా సత్కరించారు. ముఖ్యమంత్రి దంపతులను నిన్నను, ఈ వేళ కూడా ఎడ తెరపి లేకుండా అనేక మంది స్త్రీలు, పురుషులు సందర్శించి వారు పదికాలాలపాటు ముఖ్యమంత్రిగా ప్రజాసేవ చేయాలనే ఆకాంక్ష వెల్లడించారు.

ఈ వేళ ఉదయం అనేక మంది బడి పిల్లలు కూడా ముఖ్యమంత్రిని దర్శించి, తమ అభినందనలు తెలిపారు.

సిద్దీలు కొందరు ఈ ఉదయం వారింటి వద్ద నృత్యం చేశారు. కొందరు కోయ వేషాలు వేసి వచ్చారు. ఈ వేళ మధ్యాహ్నం వరకు ముఖ్యమంత్రి ఎడతెరపి లేకుండా తమను మాడవచ్చిన వారిని పలకరించి, కుశల ప్రశ్నలు చేసి, కృతజ్ఞత తెలియజేశారు.

రు 5 వేలకు చెక్కు

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 58 వ జన్మ దినోత్సవ సందర్భాన ఒక గుప్త దాత రు.5 వేలకు ఒక చెక్కును పంపించారు. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చిన సత్కార్యానికి ఈ నిధిని వినియోగించవలసిందిగా ఆయన కోరారు.

ఈ వేళ ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రిని సందర్శించి, ఉపాధ్యాయులకు వారు చేసిన ఉపకారానికి ఉపాధ్యాయుల ఎడ వారికిగల ఆదరాభిమానాలకు చిహ్నంగా ఒక అంగుళీకాన్ని బహూకరించారు.

అనేక మంది విద్యార్థి సంఘాల ప్రతినిధులు, యువతీయువకులు ముఖ్యమంత్రిని ఈ వేళ సందర్శించి తమ అభివాదాలను అందజేశారు. ముఖ్యమంత్రి బస ఆనంద నిలయంలో నిన్న వేదలకు అన్నదానం జరిగింది.

లేఖలు

ఉపాధ్యాయులకు ప్రత్యేక కాజువల్ లీవు

ఆర్యా,

విద్యాశాఖలో ఉపాధ్యాయులకు సంవత్సరమునకు 12 రోజులు క్యాజువల్ లీవు అర్హత యున్నది. అది కాక 'స్పెషల్ క్యాజువల్ లీవు ఏడు దినములు' వెకేషన్ డిపార్టుమెంటులో పనిచేయువారు తీసికోవచ్చునని ప్రభుత్వ ఉత్తర్వులున్ను, అందుబుత్పన్నమైన సందేహములకు వివరణలున్ను ప్రభుత్వమునుండి ప్రకటింపబడియు దాని ఫలితాన్ని అనుభవించడానికి వోచుకోని అభాగ్యులైన ఉపాధ్యాయులు ఉన్నారు.

అనెక్చరు ఏడు ఫండమెంటలో రూల్పునకు ప్రభుత్వము జి. ఒ. యం. యస్. నెం. 47 పై వాన్పు లేది 19—2—1965 లో ఒక పవరణ ద్వారాస్పెషల్ క్యాజువల్ లీవుకు వెకేషన్ డిపార్టుమెంటుకు అన్వయింపజేయడమైనది. అదే ఫండమెంటల్ రూల్పు ఏడునకు 10. సి. సి అదనంగా చేర్చబడియుంది. అందు స్పెషల్ క్యాజువల్ లీవును 'అవసర పరిస్థితులకు' 'గృహ అత్యావసర పరిస్థితులకు' పొందవచ్చుననియు, అట్టి సెలవు దరఖాస్తును డిపార్టుమెంటు అధికారి మంజూరు చేయునను నియు స్పష్టముగానున్నది. అయితే దీనిపై విద్యాశాఖ డైరెక్టరు వారు తమ ప్రొసీడింగ్సు ఆర్.సి.నెం. 242 ఆర్. 3. తేది25.3.65 లో డిపార్టుమెంటు అధికారికి బదులు 'కార్యాలయపెద్ద' అని వివరణ యిచ్చియున్నారు.

పై వివరణప్రకారం అయా పాటశాలల హెడ్మాస్టర్లు స్పెషల్ క్యాజువల్ లీవును మంజూరు చేసే అధికారమును పొందియున్నారు. మరియు స్పెషల్‌క్యాజువల్ లీవును ఏయే సందర్భములలో, ఏ విధముగా మంజూరు చేయనగునను విషయం కడపజిల్లా డి. ఇ. ఒ.గారు ఇయస్‌డిటి. ఆర్. సి. నెం. 45 యస్ 1/66 తేది 18—3- 66 లో ప్రభుత్వమునకు తెల్పిన సందేహములకు విద్యాశాఖ డైరెక్టరు వారుతమప్రొసీడింగ్సు ఆర్.సి.నెం. 1789/సి 2/65 తేది 11—4—66 లో పూర్తి వివరములు వివరించియున్నారు.

చాల వివరముగ, స్పష్టముగ వివరణలు యున్నను కొందరు హెడ్మాస్టర్లు తమ అసిస్టెంట్ల లీవు దరఖాస్తులను నిరాకరించుటయో లేక సమితి ఆఫీసులనుండి ఏలాటి ఉత్తర్వులు లేవనే కారణము చూపి అట్టి దరఖాస్తులను సమితి ఆఫీసులకు పంపి వేయుచున్నారు. సమితి అధికారులు వీటిపై ఏలాటి పరిశీలన చేయక సందిగ్ధావస్థలో ఉంచుతూ ఆ దినములకు జీతమును నిలుపుదల చేయుచున్నారు. ధరలు పెరిగిపోయి వాలిచాలి జీతములతో సతమతమయ్యే ఉపాధ్యాయుడు పడేఆర్థిక, మానసికబాధలు వర్ణనాతీతములు.

పదరు జి. ఒ. లు సమితులకు తెలియడ మెప్పుడు? తెలియజేసేవారెవ్వరు? ఈ సమస్య పరిష్కారమయ్యేదెట్లు? అంతా అయోమయంగా యుంది. జి. ఒ. లు సృష్టించబడడం ఒక ఎత్తు. వాటిని ఆయా శాఖలలో అమలు జరిపి అనుభవించునట్లు చేయుట మరియొక ఎత్తుగాయుంది. ప్రభుత్వము వెంటనే ఈ ఉత్తర్వులు ఆ యా జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు అందజేయించి రాష్ట్ర వ్యాప్తమైన ఈ సమస్యను పరిష్కరించి ఉపాధ్యాయులోకము స్పెషల్ క్యాజువల్ లీవును ఉపయోగించుకొనుటకు దోహదమొసంగవలయునని మనవిచేయుచున్నాను.

ఎ. వి. కృష్ణారెడ్డి. (అధ్యక్షులు)
చిత్తూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం

చేనేతవారి దుస్థితి

ఆర్యా !

చేనేత పరిశ్రమ వినియోగిస్తున్న నూళ్ళపై ఇండియా ప్రభుత్వము గత మార్చి నుండి మాటిక

ముఖ్య మంత్రి జన్మదిన-

దీనజనులకు ఉత్తా హజనకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29 : జంటనగరాలలోని అనాథశరణాలయాలలో నివసించే మూడువేలమంది నిన్న ఉదయం సంతోషం, ఆశ్చర్యం జనించే ఒక అనుభవంపొందారు. వారిలో ప్రతిఒక్కరికీ ఒక మిఠాయాం కేసు ఎవరో తెలియని వ్యక్తినుంచి బహుమతిగా అందింది. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి పుట్టిన రోజు పండుగ సందర్భంగా ఈ మిఠాయిలు బహుమతి అందజేయబడింది.

ప్రతి మిఠాయిల డబ్బికి ఒక కాగితం అంటింది. "ముఖ్యమంత్రిఆయురారోగ్య ఐశ్వర్యాలకు మనం ధనమంతుని ప్రార్థన చేయుదాం నేడు ఆయన జన్మదినం —ఒక శ్రేయోభిలాషి" అని వ్రాయబడి ఉంది.

ఈ మిఠాయి బహుమతులు అందిన అనాథశరణాలయాలలో బన్సీలాల్‌పేట, యూసుఫ్‌పురా, ముషీరాబాద్‌లోని అనాథశరణాలయాలు హిమాయత్‌నగర్ లోగం ఆశ్రమం, కవాడిగూడలోని కమ్మ లోగం ఆశ్రమం, మోతీనగర్‌లోని శివానంద బాయ్స్ హోంటల్, మొఘల్‌పురాలోని అనాథ్, గోల్కొండలోని రాధాకృష్ణహోమ్ మొదలైనవి ఉన్నవి.

ఈ అవకాశం వినియోగించుకుని ఈ కేంద్రాలలోనివారు అంతా కలసి ముఖ్యమంత్రి పుట్టినరోజు ఆ పండుగ జరుపుకొన్నారు. ఆయనకు దీర్ఘాయురారోగ్యాలు కలగాలని ప్రార్థించారు.

—:o:—

కొత్తగూడెంలో మొదటిథర్మల్ యూనిట్

ఆగస్టు మధ్యన పూర్తి ఉత్పాదనచేయగల సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29 : కొత్తగూడెం థర్మల్‌కేంద్రంలో 60 మెగావాట్ల మొట్ట మొదటి యూనిట్ త్వరలో పనిచేయటం ద్వారా జూలై 4వ తేదీన, పనిచేయటం ప్రారంభించింది. బాస్లతో పనిచేయటంద్వారా ఆగస్టు మధ్యలో ఈ థర్మల్ యూనిట్‌ద్వారా పూర్తి ఉత్పత్తి జరుగగలదని భావిస్తున్నారు.

రామగుండం థర్మల్ కేంద్రంలోని కొత్త ఇంగ్రాబాయిలరుకు సంబంధించిన పని పూర్తి అయింది. కాని ప్రారంభిక దశలో ఉండే కొన్ని ఇబ్బందులు కలిగి అవి తొలగించటానికి ఏర్పాట్లు సాగుతున్నవి.

ఆగస్టు 1965 నుంచి మే 1966 దాకా 64 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయబడింది.

—:o:—

యజమానిని హత్యచేసి ఇంటిదోపిడి

చిత్తూరు జిల్లాలో

దారుణ సంఘటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28 : చిత్తూరు జిల్లా కలికిడ గ్రామానికి 8 మైళ్ల దూరంలో ఉన్న కాదరాయి చెరువు గ్రామంలో ఎవరో తెలియని కొందరు వ్యక్తులు బొమ్మిశెట్టి వారాయణ అనే వ్యక్తిని ఉరితీసి హత్యచేసి, అనంతరం ఇంటిని దోచుకుని పరారీ అయారు.

హత్య జరిగినప్పుడు వ్యక్తి బంధువు ఒకరు ఈ దారుణం గురించి పోలీసులకు రిపోర్టు ఇచ్చాడు.

పోలీసుల దర్యాప్తు ప్రారంభం అయింది. చిత్తూరుజిల్లా పోలీసు అధ్యక్షులైన దుండగులను పసిగట్టటానికి పోలీసు కుక్కలను పంపించారు.

మిజో తిరుగుబాటు అణచివేతకు చర్యలు

రాజ్యసభలో దేశీయాంగ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూలై 29 :

మిజో జిల్లాలో తిరుగుబాటును నిర్మూలించడానికి భారత్ ప్రభుత్వం సర్వవిధములా తన శక్తియుక్తులను కేంద్రీకరిస్తున్నదని దేశీయాంగమంత్రి శ్రీ జి ఎల్ నందా యివాళ రాజ్యసభలో శ్రీ బి. కె పి సిన్హాకు తెలియజేశారు.

ఈ తిరుగుబాటు మొక్క విధేయ వర్గం నుండా ? మిజో విద్రోహులు ఆయుధాలు, క్షణ పొందడానికి పాకిస్తాన్‌లో ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటున్నారా ? అని శ్రీ ముల్కాగోయెంకరెడ్డి ప్రశ్నించారు. అక్కడ అల్లరి పుష్పించడంలో ఒక విధేశ రాజ్యానికి ఆసక్తి వుందని శ్రీ నందా అనాచిచ్చారు. మిజో విద్రోహులు విధేశ సహాయాన్ని పొందుతున్నారని, దానిని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నామని శ్రీ నందా వివరించారు.

మిజో విద్రోహులు, వారి తిరుగుబాటు దారులతో చేతులు కలుపుతున్నారా ? అని శ్రీ డి. తంగరీ ప్రశ్నించగా అదియర్థమేమని శ్రీ నందా సమాధానమిచ్చారు. వారు చేతులు కలపడానికి యత్నించిన సమయంలోనే సమాచారం అందినదని, దానిని ఎదుర్కోడానికి ప్రయత్నిస్తున్నామని దేశీయాంగమంత్రి వివరించారు.

ఆ ప్రాంతంలో మన పరిపాలనను నిర్విఘ్నం చేయడానికి పాకిస్తాన్ యత్నిస్తున్న దృష్టిలో మిజో కొండలజిల్లాను సైనిక పరిపాలనకు అప్పగించరాదా ? అని శ్రీ లోకనాథ్ మిశ్రా ప్రశ్నించారు. అప్పుడు సభాధ్యక్షుడు డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఇది వ్యవ తీసుకోదానికి సూచన అని అన్నారు.

భద్రతా దళాలను తీసుకోవడంతోపాటు, తిరుగుబాటు దారులను సహించకుండా వుండే వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని శ్రీ నందా తెలియజేశారు. అంటే ఈ సంబంధంలో కచ్చితమైన సమాచారం ఇవ్వకూడదనీ ఆయన అన్నారు.

మిజో జిల్లాలో అల్లరి పల్లపైన శాంతి భద్రతల సమస్యకాదని, అది తిరుగుబాటనీ, దానిని ఆ దోరణితోనే పరిగణిస్తున్నామని శ్రీ నందా తెల్పారు.

తిరుగుబాటును తుడుముట్టేంతే తేడి పర్యవసానంగా చెప్పడం సాధ్యంకాదు శ్రీ నందా శ్రీరామరెడ్డికి తెలియజేశారు. తిరుగుబాటును అణచివేయడానికి ప్రశాంత పరిస్థితి నెలకొల్పడానికి అవసరమైన బలాన్ని ఉపయోగించడానికి ప్రయత్నిస్తున్నామని, శ్రీ నందా వివరించారు.

అసలు ప్రశ్నకు సమాధాన మివ్వడంలో పోరులపై దాడి ఆ సందర్భంలో జరిగిన ప్రాణ నష్టాలకు సంబంధించిన సమాచారాన్ని దేశీయాంగ శాఖ ఎందుకు ఇవ్వలేదని శ్రీ అర్జున్ అరోరా ప్రశ్నించారు. రోజు వారీ వార్తలను బట్టి సమాచారం తయారు చేయడంలో ఈ శాఖ అసమర్థంగా వుందా ? అని కూడా ఆయన ప్రశ్నించారు.

మెక్కో తగిన పరిణామాలపై తనకు నిత్యమూ సమాచారం అందుతోందని శ్రీ నందా చెప్పారు. సంఘటనలపై అర్థవంతైన సమాచారం ఇచ్చేందుకు తమ శాఖ రక్షణ అధికారులను అడగవలసి వుందని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, జూలై 29—రూపాయి విలువ తగ్గింపుపై శ్రీ భూపేష్‌గుప్తా ప్రతిపాదించే తీర్మానమును రాజ్యసభ ఆగస్టు 8 సోమవారం నాడు చర్చించగలదని, సభా నాయకుడు శ్రీ ఎస్. పి. చాగ్లా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

దక్షిణ వియత్నాంకు మోటారుశకటాల ఎగుమతి

రాజ్యసభలో

మనూభాయ్‌షా వివరణ

న్యూఢిల్లీ, జూలై 28: 1965—66లో దక్షిణవియత్నాంకు ఎగుమతి చేసిన 13 లక్షల 34 వేల విలువగల మోటారుశకటాలు వ్యాపార ప్రయోజనాలకు వినియోగించబడినవి, వేరు రాజ్యాధిపతి వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా తెలియజేశారు.

ఈ ఎగుమతులన్నీ ప్రైవేటు వ్యాపారస్థులద్వారా ఎగుమతులు జరిగినవి.

శ్రీ అర్జున్ అరోరా (కాంగ్రెసు), శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూనిస్టు), శ్రీ వీరేన్ షా (కమ్యూనిస్టు) తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి జవాబులు చెప్పారు. దక్షిణ వియత్నాంకు ట్రక్కులను ఎగుమతిచేస్తే వాటిని సైనిక అవసరాలకు వినియోగించే ప్రమాదం వున్నదని ఈ సభ్యులు ఆభ్యంతరం తెలియజేశారు.

అంతర్జాతీయ కంట్రోలు సంఘం అధ్యక్షుడు హూదాలో పుంటంచేత జెనీవా ఒప్పందంపై సంతకం చేసిన దేశం అనటంచేత భారత్ బాధ్యతలు విశిష్టమైనవని వారు పేర్కొన్నారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాల్లో కోత వుండదు

అశోక్ మెహతా ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 29 : ప్రభుత్వ వ్యయంలో పొదుపు చేయాలని ఇటీవల చేసిన నిర్ణయం వల్ల సమాజాభివృద్ధి, కార్యక్రమాలలోనూ, వెనుకబడిన జాతుల పురోభివృద్ధి కార్యక్రమాలలోనూ కోత ఉండదని కేంద్ర ప్రణాళికా, సమాజాభివృద్ధి శాఖామంత్రి శ్రీ అశోక్ మెహతా పేర్కొన్నారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలు అధికోత్పత్తిలో భాగం కనుక నాణ్యత ప్రణాళికలో వాటిని తగ్గించటం జరుగలేదని సమాజాభివృద్ధి శాఖ పార్లమెంటరీ సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మెహతా పేర్కొన్నారు.

ప్రస్తుతం చేసిన తాత్కాలిక నిర్ణయం ప్రకారం సాధారణ పరిపాలనలో 3 శాతం, సెట్లుబడిలో 5 శాతం, పౌర అర్థంలో 15 శాతం కోత విధించాలని నిర్ణయించినట్లు కేంద్ర ప్రణాళికా మంత్రి పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నిధుల పరిధిలో సమాజాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకై సభ్యులు ప్రతిపాదనలు చేయాలని శ్రీ మెహతా కోరారు.

1966 షెడ్యూలు కులాల, తెగల బిల్లు పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదించబడుతుందని సమాజాభివృద్ధి ఉపమంత్రి తెలియజేశారు.

మజీద్ ముషావరత్ కార్యనిర్వాహకవర్గం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28 : అఖిలభారత మజ్లిస్‌ముషావరత్ (ముస్లిం సంబంధాలకు) శ్రీ హబీబుర్‌రహమాన్‌ను హైదరాబాద్ శాఖకు అధ్యక్షునిగా నియమించింది. ఇతర కార్యనిర్వాహక సభ్యులు : మౌలానాహబీబ్ ఉమర్‌హుస్సేనీ—ఉపాధ్యక్షుడు, నవాబ్‌తాహిర్ అతీఖాన్—ప్రధాన కార్యదర్శి, శ్రీ హబీబుర్ రహమాన్—కోశాధికారి.

ధరల పెంగుదలపై మంత్రి వాగ్ఖండనలు లోక్‌సభలో అలజడి

న్యూఢిల్లీ, జూలై 29:

దేశంలో ఎక్కడి కూడా నిత్యావసర వస్తువుల ధరలలో అకారణమైన పెరుగుదల కన్పించలేదని వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్ షా యివాళ లోక్‌సభలో పేర్కొన్నప్పుడు, ఆ వాదనను ప్రతిపక్షాలవారు తీవ్రంగా ప్రతిఘటించారు.

ప్రశ్నోత్తరాల సమయం 20 నిముషాల పేరు రణగొణ ధ్వనులతో, అడ్డు సవాళ్లతో సాగింది. ఆవంతరంధరల పరిస్థితిపై ప్రత్యేక చర్చజరగాలనేఅభ్యర్థనను సభాపతి శ్రీ పాకం పింగ్ ఆమోదించారు. ధరలపై ప్రత్యేక చర్చ జరగాలనికాంగ్రెసు సభ్యులుకూడా కోరారు.

శ్రీ సమాభాయి షా ప్రశ్నలకు సమాధానమిస్తూ అత్యవసర వస్తువుల పట్టాలలోకి ఎక్కువ వస్తువులను గొనివచ్చే విషయం పరిశీలనలో వున్నట్లు వెల్లడించారు.

రూపాయి విలువ తగ్గింపు తర్వాత ధరలు పెరగకుండా స్థిరీకరించేందుకు ప్రభుత్వ తీసుకున్న చర్యలనుగురించి శ్రీ షా ఒక ప్రకటన చేశారు.

ధరల పెరుగుదలను నివారించేందుకు తీసుకోవలసిన చర్యలు గురించి పరిశీలించడానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయబడింది. నిత్యావసరవస్తువుల రవాణా, వంపిణీ మొదలైన అంశాలను చూడడానికి పౌర సరఫరా కమీషనర్‌ను నియమించినట్లు శ్రీ షా తెలియజేశారు.

ప్రభుత్వం తాను తీసుకొన్న చర్యలవల్ల, ధరల పెరుగుదలను అరికట్టగలిగిందా? అని శ్రీయుతులు హేమ్‌బారువా, ఎస్.ఎన్. ద్వివేది, కవాలియా, ఒంకారులాల్, హెచ్.ఎ. కాముల్ ప్రభృతులు పెమ్కుమంది ప్రశ్నించారు.

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో తాత్కాలికంగా ద్రవ్యోల్బణం వుందని, అధ్రవ్యోల్బణం కొనసాగుతున్నదని శ్రీ షా చెప్పారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నందుకు ప్రభుత్వం ఆందోళన చెందుతున్నదని వాటిని అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నామని శ్రీ షా వివరించారు.

నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన సందర్భంలు ప్రభుత్వదృష్టికి తీసుకు రావలసిందిగా ఆయన సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

ఆధిక ధరల దృష్ట్యా తాత్కాలిక భృతి

రాష్ట్ర వైద్యఉద్యోగుల సంఘం

హైదరాబాద్ శాఖ విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 28 : ఆంధ్రప్రదేశ్ వైద్య ఉద్యోగుల సంఘం, హైదరాబాద్ శాఖ కార్యనిర్వాహకవర్గం పే కమీషన్ గడువును పొడిగించినందుకు విరసత తెలుపుతూ,రూపాయి విలువ తగ్గింపు అనంతరం ధరలు పెరిగిన పరిస్థితికి అనుగుణంగా తాత్కాలిక భృతి ఇవ్వవలసి గట్టిగానోరిచింది.ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలలోని కార్మిక సంఘాలు, ఎన్.జి.ఓ సంఘము, కార్యరణ సంఘం సమావేశమై కార్యక్రమం ఒకటి రూపొందించాలని ఈ వైద్య ఉద్యోగుల సంఘం కార్యనిర్వాహక వర్గం విజ్ఞప్తిచేసింది. కార్యనిర్వాహకవర్గం సమావేశానికి హైదరాబాద్ శాఖ ఉపాధ్యక్షులు శ్రీ మహమ్మద్ హబీబుల్లా అధ్యక్షత వహించారు.

ముందున్న గడ్డురోజులు దృష్ట్యా స్వార్థత్యాగం అలవరచుకోవాలి

కార్మికులకు శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్బోధ: అధికోత్పత్తికి కృషి చేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 29

ముందున్న గడ్డు మాసాలను దృష్టిలో పెట్టుకొని జాతీయస్థాయి దృష్ట్యా కార్మికవర్గాలు కొంతవరకు స్వార్థాన్ని విడనాడాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు ఉద్బోధించారు. దీనిని మనం తప్పించుకోజాలమని ఆయన అన్నారు

భారత కార్మిక మహాసభ రెండు రోజుల సమావేశానికి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అధ్యక్షత వహిస్తూ, దేశంలోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని అధిగమించేందుకై "ఉత్పత్తి పెంచటం ? అదోగతికి గురికావడమా ?" అన్నది నేటి నినాదం కావాల్సివస్తుంది.

అయితే కార్మిక వర్గాల బాధలు, ఇబ్బందులు ప్రభుత్వానికి తెలుసునని, వారికి సాధ్యమయినంత మేరకు సహాయం అందజేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని ఆయన హామీ ఇచ్చారు.

మన ఆర్థిక పరిస్థితి పరిష్కారానికి రూపాయి మారకం విలువ తగ్గించడం జరిగిందని, అయితే రూపాయి మారకం విలువ తగ్గినంత మాత్రాన మన ఆర్థిక సమస్యలు పరిష్కారం కావని, దాని తర్వాత గరిష్ఠ ఉత్పత్తిలో ఆర్థిక, జాతీయ జీవన రంగాలలో క్రమశిక్షణ నెలకొనాలని, మనం అన్ని చోట్ల పొదుపు పాటించాలని శ్రీ జగ్‌జీవన్‌రాం అన్నారు.

ప్రస్తుత పరిస్థితిలో ఉత్పత్తి అవిచ్ఛిన్నంగా సాగాలని, ఇది జేయకుండా మనం ముందుకు పోజాలమని ఆయన అన్నారు.

సమ్మెలు కార్మికుల చేతిలో ఉన్న వ్యాయమమైన ఆయుధాలే అయినప్పటికీ, ఉత్పత్తి సమ్యానికి అవరోధం కలిగించే చర్యను అభివృద్ధి పథంలోని ఆర్థిక వ్యవస్థ భరించజాలదని ఆయన చెప్పారు.

ధరల విషయంలో తీవ్రమైన బాధ్యతలు కార్మికులు భుజానదిన జీవనాన్ని భారం చేస్తున్నవని, కార్మికుల కోర్కెల పరిశీలన సందర్భంలో యజమానులు ఈ విషయం గుర్తించుకో నందున్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంలో వేతన స్థంభనం చేయాలన్న కొందరి సూచనను గురించి ప్రస్తావిస్తూ, మన సమస్యలకు వేతన స్థంభనం పరిష్కారమని కాని, ఇది ఆచరణ సాధ్యమని కాని తాను విశ్వసించడం లేదన్నారు.

కొందరు కార్మికులు అందోళన చేస్తున్న కరువుభత్యం విషయం వస్తు సూచితో ముడిపెట్టే విషయం మాత్రప్రాయంగా ఈ వరకే ఆమోదింపబడిందని, పెక్కు పరిశ్రమలలో ఇది అమలు జరుగుతున్నదని ఆయన చెబుతూ, మిగతా పరిశ్రమలు కూడా అమలు చేయగలవన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్మిక ప్రణాళికను రూపొందిస్తున్నందున ఇప్పుడు గత ప్రణాళికలో విజయాలు వైఫల్యాల మంచి గుణపాఠాలు నేర్చుకునేందుకై దాని ఫలితాలను అంచనా వేయవలసి ఉన్నదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

ధరల స్థంభన, లాభాల స్థంభనలో కలిసి మాత్రమే వేతన స్థంభనను గురించి ఆలోచించడం సాధ్యమవ్వాలి.

పక్రమమైన ధరలకు నిత్యావసర వస్తువుల పప్లయికి సహకార సంఘాలు నెలకొల్పడం ద్వారా సమాజంలోని పేద వర్గాలకు సహాయానికి ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యలను గురించి ఆయన వివరించారు.

యాంత్రీకరణ సమస్యను గురించి కార్మిక మంత్రి ప్రస్తావిస్తూ, కొత్తగా స్థాపించే పరిశ్రమలలో ఇది అంతగా సమస్యలు లేకెత్తించక పోయినా,ప్రస్తుతం ఉన్న సంస్థలలో మాత్రం దీనివల్ల కార్మికులను తొలగించే పరిస్థితి ఏర్పడవచ్చునని అన్నారు.

సమాజికంగా అంతగా చెరువు కలుగకుండాను కార్మికులకు అతితక్కువ నష్టం కలిగే విధంగాను క్రమబద్ధమైన రీతిలో యాంత్రీకరణ విధానాన్ని అనుసరించాలని ఆయన చెప్పారు.

పారిశ్రామిక సత్సంబంధాల పరిరక్షణకై క్రమశిక్షణ, పారిశ్రామిక శాంతి తీర్మానాలలోని నిబంధనలు పాటించవలసిన అవసరాలను గురించి శ్రీ జగజీవన్‌రామ్ గట్టిగా వాక్రుచ్చారు.

పారిశ్రామిక రంగంలో రాష్ట్రం అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రశంస

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

వరంగల్, జూలై 28 : భారత పారిశ్రామిక పటంలో ఆంధ్రప్రదేశ్‌కు స్థానం కల్పించడంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి విశిష్టమైన పాత్ర వహించారని ఆర్థిక, పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఇక్కడ చెప్పారు.

తన నివాసప్రదేశం వల్లనే రాష్ట్రం అన్ని రంగాలలో పత్యేక ప్రగతి సాధించు జరిగిన కృషికి తను కారకుడనని ఆయన చెప్పుకోలేదని శ్రీ చెన్నారెడ్డి అన్నారు. నిన్నరాత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జన్మదినోత్సవ సందర్భ విడుదల చేస్తూ, చెన్నారెడ్డి పై విధంగా అన్నారు.

రాష్ట్ర ప్రగతికి ప్రముఖంగా కృషి చేయవలసిన కాంగ్రెస్ వారులు వర్గ విభేదాలు విడనాడాలని ఆయన కోరారు. ఈ జన్మదిన సందర్భంగా అందరూ రూపొందించిన ప్రసూనవర్షం శ్రీయుతులు సుబ్బారెడ్డి, ఎస్.ఎ. పిజిత్, కిషోర్ హైదరాబాదీ ప్రభృతులు ప్రసంగించారు.

సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ హయగ్రీవాచారి హర్షాతిరేకతతో అన్ని వర్గాల ప్రజల పట్ల ప్రేమాభిమానాలు చూపి వారి గౌరవాదరాలు పొందిన శ్రీ బ్రహ్మానందరెడ్డి సేవలను ప్రస్తుతించారు. వరంగల్ పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. బుచ్చయ్య సభికులకు స్వాగతం చెప్పారు.

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ అదితరుల నుంచి వచ్చిన సందేశాలను శ్రీ ముసిర్ జమాల్ చదివి వినిపించారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు పి. ధర్మారెడ్డి, నగరం కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ పి. ఎస్. మూర్తి తదితరులు ప్రసంగించారు. శ్రీ ఎ. సత్యనారాయణ సందర్భ సమర్పణ చేశారు.

ఎ సి. సుబ్బారెడ్డి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 29 : వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నేడు జయదేవ్ సెంటర్‌ను వెళ్లారు. తిరిగి సాయంత్రం లోపల హైదరాబాద్ వస్తారు.

పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేట్ లిమిటెడ్
మదరాసు-17

B-TEX OINTMENT BOMBAY & CALCUTTA
బి-టెక్స్
తెలుపు ఆయింట్‌మెంట్
కామర్, దురద, చలి వలన కలిగే పగుళ్లు, చిరుము మరియు మెటినులకు
ఒకేసారి తొలగింపు

SHRI-EB-17 TL
ఎప్లెలా
ఎప్లెలాను సరళమైన ధరకే కొనండి
'112' స్టాండర్డ్ సైజు : 62 పై. • ప్రతిపెట్టెకు.
'113' మీడియమ్ సైజు : 88 పై. • ప్రతిపెట్టెకు.
• స్థానికవస్త్రాలను మినహాయించి చీకటిలో మీ చెలికాడు
ఎప్లెలా బ్యాటరీస్ లిమిటెడ్

మంచి ఆరోగ్యముకొరకు
మరియు ఎక్కువ పాలు ఇచ్చుటకు
OK బ్రాండ్
పశుగ్రాసం
అన్ని పశువులకు విటమిన్లుతో కూడిన ఆహారము.
50.72 కిలోల బస్తాలలో దొరుకును
దొరుకు చోట్లు :
గుంటూరు జిల్లా -
(1) వంటూరు పార్థసారథి అండ్ కో., బండల బజారు, గుంటూరు.
(2) కోరమాండల్ ఫెర్టిలైజర్స్, వంటపేట, ఒంగోలు.
(3) కిసాన్ ట్రేడర్సు, పోటిమస్టేషన్ ఎదుట, లర్నార్‌రోడ్డు, చీరాల.
(4) కిసాన్ ట్రేడర్సు, బస్‌స్టాండు దగ్గర, బాపట్ల.
(5) శ్రీ కన్యకాపరమేశ్వరి జనరల్ స్టోర్సు, తెనాలి.
(6 గుడ్‌విల్ ట్రేడింగ్ కంపెనీ, కళామందిర్ కెదురుగా, చిలకలూరి పేట.
కృష్ణాజిల్లా -
(1) గజవల్లి కోటయ్య, మాకల సుబ్బారావు అండ్ కో. } కెనాల్‌రోడ్డు, విజయవాడ—1.
(2) యండూరి రాధాకృష్ణమూర్తి, పి. వి. ఆర్. కృష్ణమూర్తి } మసీదు సందు, విజయవాడ—1.
(3) జయా ట్రేడర్సు, లింక్‌రోడ్డు, గుడివాడ.
(4) శ్రీ సీతారామ ట్రేడింగ్ కంపెనీ, కొత్త పేట, నూజివీడు (కృష్ణా జిల్లా)
(5) శ్రీవెంకటేశ్వర ఫీడ్స్, ప్రొపయిటర్: శ్రీపతి కొండయ్య, 122. కట్టాబత్తిని, కుటికిపల్లి.
పశ్చిమగోదావరి జిల్లా -
(1) రామకృష్ణ ట్రేడింగ్ కంపెనీ (పారిస్ పెర్టిలైజర్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్), కెనాల్‌రోడ్డు, ఏలూరు.
(2) లక్ష్మీనరసింహం అండ్ కో., మెయిన్‌రోడ్డు, పాలకొల్లు.
(3) వబిలిశెట్టి అంజనేయులు, మెయిన్‌రోడ్డు, భీమవరం.
తూర్పుగోదావరి జిల్లా :-
(1) లొగ్గ వరపు సత్యానందం, చిట్టూరివారి వీధి, కాకినాడ.
(2) బొండాడ మాకరాజు అండ్ కో., తుని.
ముఖ్యమైన యితరచోట్ల స్టాకిస్టులు కావలెను
వివరములకు :
గుంటూరు, కృష్ణా, పశ్చిమ అండ్ తూర్పు గోదావరి జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్స్ :
శ్రీ మదు ట్రేడింగ్ కంపెనీ, రామరాయణ వీధి, విజయవాడ- 1 (ఎ.పి.)
శ్రీకాకుళం, విశాఖపట్నం, వరంగల్, ఖమ్మం జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు :
తారా ఏజెన్సీస్, గోవరపు రామచంద్రరావు వీధి, సూర్యారావుపేట, విజయవాడ—2.

మొట్టమొదటి భారతీయ
సిస్టమిక్ క్రిమిసంహారిణి


రోగోర్ పంటలకు
ఇంతకు ముందు లేని సరిక్రొత్త రకమైన రక్షణ!
రోగోర్ అంటే ఏమిటి?
రోగోర్ మొట్టమొదట, ఏకైక భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి, అనేక పంటలకు క్రొత్తరకమైన రక్షణ నిస్తుంది. స్ప్రే బల్లిన తడవాక, ఆకులు, పేళ్ల ద్వారా అది పీల్చుకోబడి మొక్క పనరు ప్రవాహములోకి పోవుటచేత మొక్క అంతటికి రక్షణ నిచ్చును. రోగోర్ మొక్కలో 2 వారములు వుంటుంది. ఈ సమయంలో మొక్క యొక్క పనరు త్రాగే ఏ కీట క్రిములైనా నసిస్తాయి. రోగోర్ సురక్షితమైన క్రిమి సంహారిణి—మనుష్యులకు హానికరమైనది కాదు.
వ్యవసాయదారులకు గొప్ప తోడ్పాటు.
ప్రత్తి, పొగాకు, మిరప, జొన్న, వరి, కాయగూరలు తదితర ఆహార మరియు నుడి పరకలు పంటలను రక్షించును. దాని సిస్టమిక్ ఏక్షన్ వలన అది అత్యధిక ప్రభావం కలిగి, వ్యవసాయదారులు ఎక్కువగా, మంచి పంటలను పొందుటకు సహాయపడి, భారతీయ వ్యవసాయ ఉద్యమమునకు ఎక్కువగా తోడ్పడును.
ఇప్పుడు భారతదేశములో తయారు చేయబడును
అత్యంత విస్తృతమైన, అత్యధిక ప్రభావమైన క్రిమి సంహారిణులను తయారు చేసి భారతీయ వ్యవసాయదారులకు బాటిని అందుబాటు చేయుటకు ఇప్పటికే పూనుకొన్న టాటా సైనర్ అంతర్జాతీయ భారతదేశములో రోగోర్‌ను తయారుచేయుటకు క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించింది. దేశమందలి వస్తువుల నుండి తయారు చేసి, అదనిక, సైద్ధాంతిక వ్యవసాయ రసాయనిక పదార్థములను భారతీయ వ్యవసాయదారులకి అందుబాటు చెయ్యడంలో యోచించిన వరకములో ఇది మొదటి అంశ.
రోగోర్ హానికారకాలు, ఫిలాస, ఇంకా మొక్క పరిక్షణ క్రేడ్ మార్క్.
టాటా సైనస్ ఉత్పత్తి

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు:
ఉ॥ 7; మ॥ 1-50 సా॥ 7;
ఆంగ్లంలో వార్తలు ఉ॥ 8;
మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.

ఆదివారం; జులై 31 :

హైదరాబాద్ -ఎ

(405.4 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 మాక్రిముక్తావళి 6.50 వాద్య గోష్ఠి 7.15 సంగీతక్షణ 7.30 అమరవాణి 7.45 సుగమసంగీతం 8.30 సంగీత సుధ 9.30 సర్దం.

మ. 12.30 బర్మోత్సవాలు 1.00 రంగ పల్లి 1.40 చిత్రగీతాలు 2.00 లలిత సంగీతం 2.20 బాలవినోదం 3.00 "తీపి మనిషి".

సా. 5.35 విజయవాడ ఎకె 6.30 వ్యాపారిక విషయాలు 7.15 దీక్ష 7.45 మన ఆటలు పాటలు 8.00 మద్రాస్ ఎకె 8.15 ఈ నాటపు పాట 8.20 నగరవాణి 8.30 చిత్రమాలి 10.15 పిఠాపురం 10.35 జనగణమన.

హైదరాబాద్ బి

ఉ. 6.00 ఎ ఎకె 8.00 ఎ ఎకె.

మ. 12.30 వాద్య సంగీతం 1.00 ఎ ఎకె 2.10 గాయత్రి 2.20 ఎ ఎకె.

మ. 5.30 ఎ ఎకె 7.15 ఎ ఎకె 9.30 సా. పూర్ణసంధ్యరావు 10.35 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 మాక్రిముక్తావళి 7.15 సంగీత క్షణ 7.30 అమరవాణి 8.30 బొమ్మలిల్లు.

మ. 12.30 జంధ్యాల సత్యనారాయణ 1.00 రంగవల్లి.

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 "భక్త ప్రహ్లాద" 6.05 వాద్యబృందం 6.30 పంటసీమలు 7.15 దీక్ష 7.30 పరమవినోదిని 7.50 చిత్రతరంగిణి 8.15 హిందీలో కార్యక్రమము 8.30 జంధ్యాల సత్యనారాయణ 10.35 జనగణమన.

మద్రాస్ - ఎ

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.05 రాజాం పుష్పవనం 7.00 బజారు ధరలు 7.30 చిత్రగానం 8.15 శ్రీరంగం వి.ఎస్. కృష్ణమూర్తిరావు 10.30 మధురగీతం.

మ. 12.00 కీర్తనమాల 1.00 రాజాం పుష్పవనం 1.40 చిత్రగానం 2.10 పిపా మంజరి 3.00 చిత్రగానం 5.30 కిటి.

సా. 6.45 ఉర్దూకాలి 7.00 మధుర గీతం 7.30 వ్యవసాయదారులకు 8.30 శ్రోతలు కోరిన పాటలు

** మార్కెట్ ధరలు **

హైదరాబాదు

హైదరాబాద్, జూలై 29 : కె. జయ వకాశ్‌రావు అండ్ కంపెనీ ఉస్మాన్‌గంజి హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	
2. చిత్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	
4. వరుసు	100—122
5. కందులు	90—95
6. ఎర్రకందులు (చిన్నవి)	85—88
7. సెనలు	105—108
8. మినుములు	108—112
9. లంకలు	
10. శనగలు	140—148
11. ఉలవలు	82—85
12. పెల్లెము	65—80
13. పిల్లి	450—520
14. చింతపండు	130—170
15. ఉల్లిగడ్డ	36—41
16. గోధుమలు	140—150
17. ఎర్ర గోధుమలు	120—125
18. మక్క గోధుమలు	125—130
19. కుసుమలు	134—138
20. నువ్వులు	265—285
21. ఇలాతి వలుకు చిన్నది.	185—198
22. ఇలాతివలుకు పెద్దది	250—255
23. ఆముదాలు	150—152
24. వత్తి గింజలు	78—82
25. మంచిమానె	49.25
26. పెద్ద కందిపప్పు	121—124
27. చిన్న కంది పప్పు	110—115
28. మినప్పప్పు	143—148
29. పెసరపప్పు	138—145
30. శనగపప్పు	
31. సిరిశెనగపప్పు	118—128
32. లంకపప్పు	
33. ధనియాలు	265—280
34. ఇలాతికాయ	165—175

వెండి మార్కెట్

హైదరాబాద్, జూలై 29: సముద్రాల నుపులుగారి చంద్రయ్య, వెండి బంగారం, రుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము రు. 345—00
2. వెండి 10 గ్రాములు రు. 3—55

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, 29—7—66 విజయవాడ డిజిల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 28—7—66 నాడు అందజేసిన ఉత్పత్తి దారుల నుండి కొనుగోలుచేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక [illegible] పౌనులు).

ధాన్యం

	75 కి.	100 కి
నంబర్లు :		
విజయవాడ	రు. 35.25	47.00
కాకినాడ	35.25	47.00
చిత్తూరు	—	—
అక్కుర్లు :		
విజయవాడ	29.25	39.00
తాడేపల్లిగూడెం	29.25	39.00
కాకినాడ	29.25	39.00
ఆముదాలవలస	—	—
వస్త్రకృష్ణ కాటుకలు :		
తాడేపల్లిగూడెం	32.25	43.00
నువ్వులు :		
ఆముదాలవలస	—	—
మొలకొలుకులు :		
వెల్లూరు	35.25	47.00

మిలుబియ్యం

నంబర్లు :	100 కి.
విజయవాడ	76.02
కాకినాడ	76.02
అక్కుర్లు :	
విజయవాడ	63.45
తాడేపల్లిగూడెం	63.45
కాకినాడ	—
ఆముదాలవలస	—
పప్పు కృష్ణ కాటుకలు :	
తాడేపల్లిగూడెం	69.73
నంబర్లు : చిత్తూరు	—
నువ్వులు : ఆముదాలవలస	—
మొలకొలుకులు: వెల్లూరు	76.02

పేరుళ నగ

కాయలు : విజయవాడ	152.17
నంద్యాల	—
ఆదోని	175.62
విజయనగరం	160.00
పప్పు : విజయవాడ	222 50
నంద్యాల	—
ఆదోని	232.60
విజయనగరం	242.60
నూనె: విజయవాడ	476 50
నంద్యాల	—
ఆదోని	466.00
విజయనగరం	493.33

తిపరాలు

కందులు: విజయవాడ	82.00
గుంటూరు	—
ఆముదాలవలస	—
వినుములు : విజయవాడ	112.00
గుంటూరు	—
ఆముదాలవలస	102.00
పెసలు: విజయవాడ	100.00
గుంటూరు	—
ఆముదాలవలస	98.00
శనగలు : విజయవాడ	150.00

జొన్నలు

అనంతపురం	కెల్లని	61.21
నంద్యాల	పప్పు	54.10

బెల్లం

హిందూపురం :	మొదటిరకం	—
	మూడవరకం	—
చిత్తూరు :	మొదటిరకం	—
	మూడవరకం	65.00

దిప్పపప్పు

వేటపాలెం :	అమెరికన్‌రకం	1218.16
	దేశవాళి	1059.08
	బద్దలు	936.18
	ముక్కలు	804.46

మిర్చి

గుంటూరు	జి. 2. ఒకటవరకం	—
	జి. రెండు 2వ రకం	—
	జి. 2. చర్ల రకం	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	—	—

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి :
విజయవాడ :	320.00	—
రాజమండ్రి :	290.00	325.00
పాలకొల్లు :	—	—

పసుపు

దుగ్గిరాలలో :	కొమ్ములు	—
	కామ్మూరు	—
	దుంపలు	—
కడపలో :	కొమ్ములు	101.00
	దుంపలు	—

జనపనార

విజయవనగరం: మొదటిరకం	133.96
రెండవరకం	128.60
మూడవరకం	123.24
ఆముదాలవలసలో: మొదటిరకం	—
రెండవరకం	122.66
మూడవరకం	116.66

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, జూలై 29

వెండి కిలోగ్రాం	రు. 365—00
వెండి చిల్లరధర 10 గ్రాములు	రు 3—70

బంగారం (14 కారెట్లు)

10 గ్రాములు	రు 87.50
1 గ్రాము	రు 9.60

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా 100కిలో గ్రాములు రెడి	రు. 466—00

వేరుశెనగ కాయలు

80 కిలోగ్రాములు రు. 182—00

పసుపు

100 కిలోగ్రాములు

తిరువత్తూరు	రు. 350—00

కొబ్బరినూనె

క్విలన్ ఎం. ఎస్.	రు. 77—00
ఆలోవ్	రు. 76—00
రాజా	రు. 76—00

వేరుశనగపిండి

72 కిలో బస్తా	రు. 52—00

ప్రభుత్వం నోటీసు

హైకోర్టు తీర్పు దృష్ట్యా వదులుకోవాలని

పురపాలక సంఘం తీర్మానం

విజయవాడ, జూలై 28: మొన్న సాయంత్రం 4 గంటలకు జరిగిన విజయవాడ పురపాలక సంఘ అవసర సమావేశంలో ప్రభుత్వ సంజాయిషి నోటీసుపై కొన్నిలు సభ్యులు శ్రీ షేక్‌మస్తాన్ దాఖలు చేసిన రిట్ అప్పీలుపై తీర్పును చర్చించి యీ తీర్పు దృష్ట్యా ప్రభుత్వం తమ సంజాయిషి నోటీసును వదలుకోవలసిందిగా కోరుతూ తీర్మానం చేశారు.

ప్రభుత్వం ది 8—6 66 న జారీ చేసిన సంజాయిషి నోటీసుపై శ్రీ మస్తాన్ హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టువారు ది 5—7—66 న కొట్టి వేశారు. అందుపై చేసిన అప్పీలులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్.డి. కృష్ణరావు, న్యాయమూర్తి వోబులరెడ్డి గారలు ది. 14—7—66 న తీర్పు చెప్పారు.

అందులో క్రొత్త మున్సిపల్ చట్టం ది. 4—4- 65 న అమలులోకి వచ్చిందని దానిప్రకారం పాత చట్టం, పాత కౌన్సిలు రద్దు అయినాయని నోటీసులో 14 ఛార్జీలు ది. 4—4—65కు ముందు కౌన్సిలు చేసిన చర్యలకు సంబంధించినవని ఒకటి మాత్రం ఆ తేదీ తరువాత చేసిందన్నారు. రద్దయిపోయిన చట్టంక్రింద వ్యవహరించిన పాత కౌన్సిలు చేసిన చర్యలపట్టి యీ కౌన్సిలు తమ విధులు నిర్వహించలేదని కాని, పదేపదే తప్పు చేసిందని కాని తమ హోదాను అధికారాలను అతిక్రమించిందని కాని, దుర్వినియోగం చేసిందనికాని అభిప్రాయపడటం కష్టం అని పేర్కొన్నారు.

అయితే ప్రభుత్వం జారీ చేసిన నోటీసులో పురపాలకసంఘం చట్టంప్రకారం పరిపాలన నిర్వహించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నదని అందుకు పాత కౌన్సిలు చేసిన మొదటి 14 ఛార్జీలు ఆధారం అని, యీ ఛార్జీల యోగ్యతలను విచారించకుండా ఆ ఛార్జీలన్ని అనంగతమని చెప్పటం సాధ్యం కాదు అన్నారు.

ప్రభుత్వం దురుద్దేశంతో యీ నోటీసు జారీ చేసిందని కౌన్సిలులో తగాదాలు ఉన్నాయని అప్పీలులో పేర్కొన్న అంశంపై న్యాయమూర్తులు యీ అలోచన చాలా అస్పష్టమైనదని అందువల్ల తాము యీ అంశంపై అభిప్రాయం ప్రకటించదలుచుకోలేదన్నారు.

మొదటి 14 ఛార్జీలు పాత కౌన్సిలు చర్యలకు సంబంధించినవే అయినా 6 (3) 15 వ ఛార్జీలు కొత్త కౌన్సిలు చర్యలకు సంబంధించినవే కాబట్టి, వీటి ఆధారంగా ప్రభుత్వం నోటీసు జారీ చేయటానికి అధికారం లేదనికాని అధికారాన్ని అతిక్రమించిందని కాని పనెప్పటానికి వీలు లేదన్నారు. అందువల్ల అప్పీలునుకొట్టివేస్తున్నాం అన్నారు.

ఈ తీర్పు మీద జరిగిన చర్చలో శ్రీయుతులు బసవాఅప్పుస్వామి, పి. వి. రాఘవయ్య ఎన్. జగ్గారావు ప్రసంగించారు. శ్రీ పి. ప్రకాశరావు కోరికపై శ్రీ పి.వి. రాఘవయ్య తీర్పును చదివి తెలుగులో తర్జుమా చేశారు.

తమ ప్రసంగాలలో వారు మొదటి 14 ఛార్జీలు లెక్కలోకి తీసుకొనకపోతే మిగతా 6 (3), 15 ఛార్జీలు కౌన్సిలును రద్దు చేయటానికి తగ్గ నేరాలు ఏమీ కానవి 15 వ ఛార్జీ విషయంలో ప్రభుత్వ అనుమతి లోబడి తీర్మానం చేశామని వివరం చేశారు. అందువల్ల ప్రజాస్వామ్య సూత్రాలప్రకారం ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న యీ కౌన్సిలును రద్దు చేసే ఆలోచన మాని పార్టీ దృష్టితో చూడక యీ కౌన్సిలు మామూలు ప్రకారం నిర్వహించేందుకు అవకాశం యివ్వవలసిందిగా కోరారు.

శ్రీ జంధ్యాల దక్షిణామూర్తిగారు "ప్రభుత్వం రాజకీయ కారణాలవల్ల యీ కౌన్సిలును రద్దు చేయటానికి నిశ్చయించుకున్నందువల్ల కోర్టుకు పోవటంవల్ల ప్రయోజనం లేదని శ్రీ ఖుర్షీద్‌వంటివారు ముఖ్యమంత్రిని స్వయంగా కలుసుకొని చర్చించితే బాగుంటుంది" అని సూచించారు.

15 వ ఛార్జీలో పేర్కొన్న అలవెన్సుల విషయంలో మాత్రం ప్రభుత్వ నిబంధనల ప్రకారం జరిగిందే కాబట్టి ఆ విషయంలో సభ్యులు కోర్టుకు పోలు తమ హక్కు సాధించుకోగలరన్నారు.

పురపాలకసంఘం తీర్మానంతోపాటు కొన్ని ఛార్జీలకు అదనపు సంజాయిషి కూడా జత పర్చారు.

అంతేకాక 1965—66 రివైజు చేసిన బడ్జెటు ప్రతిపాదనలు 1966—67 బడ్జెటు అంచనాలను ప్రభుత్వం ఆమోదించిందని అందులో పురపాలక సంఘ ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగానే వుందని పేర్కొన్నదని ఆ కాపీ కూడా జతపర్చారు.

ప్రావిడెంట్ ఫండ్ బకాయిల వసూలు

రాష్ట్రాల కార్మిక మంత్రుల విభిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, జూలై 29 :

ప్రావిడెంట్ ఫండ్‌కు సొమ్మును చెల్లించనటువంటి సంస్థల నుండి బకాయిలను రాబట్టే విషయంలో రాష్ట్రాల కార్మిక శాఖా మంత్రులు విభిన్నాభిప్రాయాలను వెలిబుచ్చారు.

బకాయిలను రాబట్టడానికి శాయశక్తులా కృషి చేయాలని అందరూ వారికి కంగా అంగీకరించినప్పటికీ, ప్రభుత్వం తీసుకొనే చర్యలవల్ల సంస్థలు మూతపడే ప్రమాదం వాటిల్లకుండా చూడాలని వారు పేర్కొన్నారు.

రాష్ట్రాల కార్మిక శాఖా మంత్రుల సమావేశం కేంద్ర కార్మిక శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం అధ్యక్షతన చిన్న ఇక్కడ జరిగింది.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ మాట్లాడుతూ బకాయిలుపెట్టే యజమానులపై వేయిరూపాయల కనీస జరిమానాను విధించాలని, దీనివల్ల బకాయిలు పెట్టే పద్ధతిని నివారించవచ్చు పని సూచించారు.

వివిధ రాష్ట్రాలలో బకాయిల పరిస్థితిని తెలియజేస్తూ కార్మిక శాఖ ఈ సందర్భంలో ఒక పెద్ద మొత్తాన్ని అందజేసింది. కొన్ని రాష్ట్రాలలో బకాయిల పరిస్థితి నానాటికీ క్లిష్టమవుతోందని, ఈ ఏడాది జనవరి నెలాఖరునాటికి 486.59 లక్షల రూపాయల బకాయిలు వున్నాయనీ, ఒక్క జులై పరిశ్రమే 304 లక్షల మేరకు బకాయి పడినదని అందులో తెలిపారు.

గుజరాత్ కార్మిక మంత్రి శ్రీ మోహన్‌లాల్ వ్యాస్, బకాయిలను రాబట్టటంలో గల ఇబ్బందులను ప్రస్తావించి, సంస్థల నుంచి బకాయిలను పూర్తిగా వసూలు చేసినట్లయితే కొన్ని సంస్థలు మూతపడే ప్రమాదం వున్నదన్నారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం గుజరాత్ మంత్రిని సమర్థిస్తూ పరిశ్రమల మూతకు దారితీసే చర్యకు దిగరాదన్నారు.

మైసూరు కార్మిక శాఖ మంత్రి శ్రీ దేవరాజ ఉర్స్ తమ రాష్ట్రంలో కొందరు యజమానులు కావాలని బకాయి పెట్టి ఆ సొమ్ము చౌకబారు ఋణాలుగా వినియోగిస్తున్నారని, వారిపై తీవ్రచర్య తీసుకొనాలని కోరారు.

నభీమ బెంగాల్ కార్మిక మంత్రి శ్రీ బిజయసింగ్ నహార్ బకాయిలు పడిన వారిపై తగు చర్యలు తీసుకొని అధికారాన్ని ప్రావిడెంట్ ఫండ్ అధికారులకు యివ్వాలని సూచించారు.

మహారాష్ట్ర మంత్రి శ్రీ ఎస్. ఎం. తిడ్కే మాట్లాడుతూ తమ రాష్ట్రంలో ప్రారంభించిన కార్యక్రమం దృష్ట్యా తమ రాష్ట్రంలో బకాయిలు తగ్గవచ్చునన్నారు.

నాల్గవ ప్రణాళిక కార్యక్రమాలపై చర్చ

నాల్గవ ప్రణాళికలో అమలు జరిపే కార్మిక విధానాలు, కార్యక్రమాలు గురించి కూడా మంత్రులు చర్చ జరిపారు.

నాల్గవ ప్రణాళికలో అన్ని పారిశ్రామిక సంస్థలలో సబ్సిడీ క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.

పింఛను, నిరుద్యోగ భీమా, జీవిత భీమా పథకాలను రూపొందించి, ప్రావిడెంట్ ఫండును ఆ పథకాలకు మళ్ళించాలని, ఆయన కోరారు. కార్మికులకు పింఛను పథకాన్ని ప్రవేశపెట్టేందుకు అప్పాం ప్రభుత్వం ఒక శాసనాన్ని తీసుకొని రాదలచినదని ఆయన చెప్పారు.

నాల్గవ ప్రణాళికలో వేతనాలను ఉత్పాదకతతో జతపరచాలని మైసూరు మంత్రి కోరారు.

నాల్గవ ప్రణాళికలో పెన్షను విధించడం ద్వారా కార్మిక సంక్షేమ నిధులను ఏర్పాటు చేయాలని మంత్రులు సిఫారసు చేశారు.

అంతకుముందు కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం మాట్లాడుతూ ముందు రోజులు చాలా గడ్డుదని హెచ్చరించారు.

నాల్గవ ప్రణాళికలో ప్రభుత్వం అనుసరించదలచిన కార్మిక విధానాలు, కార్యక్రమాలు రెండు, మూడు ప్రణాళికలలోని కార్యక్రమాలకు విస్తరణ రూపమేనని ఆయన చెప్పారు.

—:o:—

ఉర్దు పాఠశాలలకు శుక్రవారం సెలవు

ప్రభుత్వం నిర్ణయంపట్ల అంజుమాన్ ఆందోళన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 28 : ఉర్దూ బోధనా భాషగా ఉన్న స్కూళ్లకు శుక్రవారం సెలవుదినంగా ప్రకటిస్తూ ప్రభుత్వంచేసిన నిర్ణయంపట్ల తీవ్రంగా ఆందోళన తెలుపుతూ అంజుమాన్‌తహఫుజీ—ఉర్దు సంస్థ ఒక ప్రత్యేక సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించింది.

దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తరువును రద్దుచేయాలని కార్యనిర్వాహకవర్గం కోరింది.

ఈ తీర్మానమును శ్రీ ఎం. జాగిరెడ్డి (ఎం.ఎల్.ఏ.) అంజుమాన్ అధ్యక్షుడు. ప్రధాన కార్యదర్శి శ్రీ తందర్ శ్రీ వాత్సవ, శాసనసభ్యులు శ్రీయుతులు ఎం.ఎ. రషీద్, టి. అంజయ్య, విద్యామంత్రి శ్రీ అల్లూరి బలరామిరెడ్డికి సమర్పించారు. "ఈ చర్యవలన మతవర్గాలమధ్య క్లిష్ట వాతావరణం ఏర్పడే ప్రమాదం ఉంది. వివిధ వర్గాలమధ్య ఉద్రిక్తత పెరిగిపోయే ప్రమాదం ఈ శుక్రవారం సెలవును చేయటంవలన కలుగుతుంది. ప్రపంచంలో ఏ ఇతర మహమ్మదీయదేశంలోను, ఇతర దేశాలలోను, ఇటువంటి సెలవు అమల్లో లేదు.

ఉర్దూకాక వేరే బోధనా భాషలుకూడా ఉన్నపాఠశాలలలో ఈ సెలవును అమలుచేయటం సిట్లా అనేది సమస్య అవుతుంది. ఈ సెలవు ముస్లిం ఉపాధ్యాయులకుకూడా వర్తిస్తుందా అనేదికూడ సమస్యగా పరిణమిస్తుంది" అని ఈ తీర్మానం వివరించింది.

దివి తాలూకాలో గుండేరు ముంపు

వేల ఎకరాలలో వరి పంటనష్టం

చల్లపల్లి, జూలై 28 : ఇటీవల కురిసిన వర్షాల వల్ల దివి తాలూకాలోను సుమారు 15 వేల ఎకరాలు నాట్లు వేసిన వైరు నీటిలో మునిగి దెబ్బతిని పోయింది. ఎకరాకు సుమారు 100 రూ. లకు పైగా ఖర్చు చేసి వేసుకున్న నాట్లు వృథా పోయినందుకు రైతులు ఎంతో చింతిస్తున్నారు.

దివిలాంటాలా మధ్యగా ప్రవహిస్తున్నగుండేరు వల్లచక్కలగడ్డ, చిట్టూరు, దేవకట్టా, కొడూరు, పంటసాల, చల్లపల్లి, లక్ష్మీపురం, మంగళాపురం, మాజేరు, పెదముత్తేవి, దడకుదురు సెంటరు, కోపూరు, చిగుమర్తేవి, చిన్నాపురం, గుండపాలెం, ఎడకుదురు, రామస్వామిపేట వగైరా గ్రామాలు గుండేరు ముంపునకు గురి అయ్యాయి.

అసలు ఈ గుండేరును వెడల్పు చేసి, మట్టి తీస్తే కాని ఈ ప్రాంతం పొలాలకు రక్షణ లేదు. గుండేరు మరమ్మత్తుకు 25 లక్షలు ఖర్చు కాగల పథకం మంజూరు అయినా, అందులో కొద్ది మొత్తంమాత్రమే ఇప్పటికి ఖర్చు చేశారని తెలుస్తున్నది. ఈ పనులలో అక్కడక్కడ వేసిన అడ్డకట్టలు సకాలంలో తీయనందున మురుగు ప్రమాదం పెరిగిందని స్థానికులు భావిస్తున్నారు.

కృష్ణాజిల్లా రైతుకాంగ్రెసు కార్యదర్శి శ్రీ పసకా రామదాస్య ప్రభృతులు దివి తాలూకాలో వరదలవల్ల కలిగిన నష్టాన్ని గురించి ఆరోగ్య మంత్రి శ్రీ యార్లగడ్డ శివరామప్రసాద్ గారికి విదితం కగా, ఆయన పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వెంకటపతిరాజు గారిని పిలిపించి తాలూకాలో మురుగు ముంపు నివారణ చర్యలు సత్వరం తీసుకోవాలని కోరగా, ఆ ఇంజనీరు, అందుకు హామీ ఇచ్చారు.

దివి తాలూకాలో అయినంపూడి మురుగు కాల్వ అనేది ఉంది. దానిని కూడా వెడల్పు, లోతు చేయని కారణాన పెదముత్తేవి ప్రాంతంలో 1100 ఎకరాల వరి పైరు నీటిపాలు అయినట్టు వార్త వచ్చింది.

కృష్ణాజిల్లా గుడివాడ, కైకలూరు తాలూకాలలో చంద్రయ్యకాల్వ, బుడమేరుమురుగు వల్ల పంటల నష్టం సంభవించింది. మిత్రా సంఘం సూచనల ప్రకారం మురుగు నీటి వనరులు కలిగించాలని స్థానికులు కోరుతున్నారు.

—:o:—

తాయ్ ప్రధాని పదవికు కత్తి

నేతల అరెస్టు

బాంగ్‌కాక్, జూలై 28 : తాయ్‌లాండ్ ప్రధాని ఫీల్డ్‌మార్షల్ తానోయ్ కిట్టికాచోర్న్‌ను, మరి యిద్దరు మంత్రులను హత్య చేయటానికి కమ్యూనిస్టులు చేసిన కుట్ర బహిర్గతమైనదని, అందులో కొందరు అరెస్టయినారని, ఉపప్రధాని జనరల్ ప్రాసాస్ చాటుసేతియన్ నిన్న చెప్పారు.

తిరుపతి కళాశాలల్లో స్థానిక విద్యార్థుల ప్రవేశం వ్యవహారం

దేవస్థానం విధానంపట్ల పురపాలక సంఘం ఆందోళన

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, జూలై 28 : తిరుపతి పట్టణంలో ఉన్న తిరుపతి తిరుమల దేవస్థానం వారి కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశానికి సంబంధించి దేవస్థానం వారు అనుసరిస్తున్న విధానంపట్ల తీవ్ర ఆందోళనను, వ్యక్తం చేస్తూ ఇక్కడ జరిగిన పురపాలక సంఘం అత్యవసర సమావేశంలో తీర్మానం చేశారు.

దేవస్థానం వారు బయట విద్యార్థులకంటే స్థానికులకు ప్రాధాన్యం యివ్వకపోవడం వలన, చిత్తూరు జిల్లా విద్యార్థుల ప్రవేశకళాశాలు వమ్ము అవుతున్నాయని తీర్మానంలో పేర్కొన్నారు.

శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల, పద్మావతి మహిళా కళాశాలల్లో ప్రవేశం విషయంలో స్థానిక విద్యార్థులకు ప్రాధాన్యం యివ్వాలని దేవస్థానం వారు ఆ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా తీర్మానం అభ్యర్థించింది.

ఈ ఏడాది నుంచే పురపాలక సంఘం అధ్యక్షుడు పి. యు. సి. తరగతులలో ఒక కళాశాలను నెలకొల్పాలని, దీనికోసం యూనివర్సిటీ అధికారులను కలుసుకొని అవసరమైన అనుమతి సంపాదించేందుకు అధ్యక్షులకు అధికారం యిస్తూనూ తీర్మానించారు.

గుంటూరు సైకిల్ డీలర్స్ అసోసియేషన్ వారి ప్రకటన

డన్‌లప్ సైకిల్ టైర్లకు మరియు ట్యూబులకు ఎక్కువ ఖరీదు చెల్లించకండి

డన్‌లప్ సైకిల్ టైర్లు మరియు ట్యూబులు వాడకుండాలని ఈ క్రింద తెలిపిన ఖరీదుకంటె ఎక్కువ చెల్లించవద్దని కోరబడుచున్నారు.

	టైర్లు.	ట్యూబులు.
డన్‌లప్ రోడ్‌స్టార్	రు. 6-84	రు. 2-96
బేట్స్ డన్‌లప్	రు. 5-69	రు. 2-67
సైకిల్‌రిక్షా బేట్స్ డన్‌లప్	రు. 8-13	[అమ్మకం పన్ను, స్థానిక పన్నులు అదనం]

మీ అవసరములకు మీ సైకిళ్లను మరియు మునిసిపల్ టాక్సులోకోసం రసీదును తీసికొని ఈ క్రింద తెలిపిన అనుమతి పొందిన డన్‌లప్ డీలర్లు ఎవరివద్ద కైనను విచ్చేయండి

1. శ్రీ వెంకటేశ్వర సైకిల్ కంపెనీ, మెయిన్ రోడ్, గుంటూరు
2. సెంట్రల్ సైకిల్ స్టోర్స్, " "
3. భవానీ సైకిల్ మార్ట్, " "
4. మెస్సర్స్ డి చిన్నయ్య సన్, " "
5. మెస్సర్స్ డి నరసింహారావు, " "
6. చౌదరి సైకిల్ షాపు, " "
7. శ్రీ లక్ష్మీ సైకిల్ స్టోర్స్, అరండల్ పేట, "
8. న్యూ సిటి సైకిల్ వర్క్ షాప్, " "
9. శ్రీ శ్రీనివాస సైకిల్ స్టోర్స్, న్యూపట్టాభిపురం, "

శ్రీ సూర్య ఆయుర్వేద నిలయం (Regd.)

H. O. పిఠాపురం (ఆంధ్ర)

ఫోన్ : 60 గ్రాము : శాన్ ప్రోడక్ట్సు.

మా ప్రధాన వైద్యులు, వైద్య మార్తాండ పి. వి. యస్. మూర్తిగారు తమ మద్రాసు బ్రాంచియందు ఆగస్టు 2, 3, 4 తేదీలలో మాత్రము ఉండి అనేక కఠిన వ్యాధులకు చికిత్స చేయుదురు.

సలహా ఉచితము.

సంప్రదింపు వేళలు :
ఉ. 8 గం. నుండి 11 గం. వరకు.
సా. 5 గం. నుండి 8 గం. వరకు

బ్రాంచి : నెం 28, ఉస్మాన్ రోడ్, టి.నగర్, మద్రాస్-17

(శారదా గర్ల్స్ హైస్కూలు ప్రక్కన)

అస్థి మూల వ్యాధులు, మూర్ఛలు, మచ్చలు, పాడలు, కుష్ఠు, బొల్లి, బోద, తర్మ వ్యాధులు, స్త్రీలయము, పరిణామశూల (గ్రేస్ట్రిక్ పెయిన్), అతి మూత్రం, మధుమేహము, అంతర కుసుమ (కేటరాక్టు), కామెర్లు, హైడ్రోసిల్, క్షయ, గుండెజబ్బులు, సుఖ వ్యాధులు, స్త్రీల శ్వేతరక్త ప్రదరములు, బుతుశూల, పిల్లల జబ్బు, అపస్మార మొదలగు అనేక కఠిన వ్యాధులు తగ్గును. సంప్రదింపుడు.

సూచన : మా ఆయుర్వేద ఔషధములు బిళ్ళలలో లభించును. మా మందులను సేవించుటకు అనుపానములు లేవు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాలకు సమానబాధ్యత

కొట్టాయంసభలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ వివరణ

కొట్టాయమ్, జూలై 28 :

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో అత్యధిక వర్గాలకు, అలాగే సంఖ్యాకి వర్గాలకుకూడా సమాన బాధ్యతలు, సమాన హక్కులు కలవని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ వివరించారు.

ఇక్కడ జవహర్‌లాల్‌నెహ్రూ పేరిట పది లక్షల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న స్టేడియంకు రాష్ట్రపతి నిన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో కొట్టాయం మున్సిపాలిటీ తనకు సమర్పించిన పౌరసన్మానానికి ఆయన బదులు చెప్పారు.

మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం క్రమంగా నిర్వహింపబడేందుకు నెహ్రూ కృషి చేశారని రాష్ట్రపతి అన్నారు.

ఒక్కోసారి ప్రజలు ఏదో నిరాశతో ఉన్నట్టు కనపడుతుంటారని, అయితే పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో వైరారిటీ వర్గాలకు, మెజారిటీ వర్గాలకు కూడా సమాన బాధ్యతకలదని మనం గుర్తుంచుకోవాలని ఆయన చెప్పారు.

రాష్ట్రపతి ఇంకా ఇలా అన్నారు: మనం ప్రజాస్వామ్య పంథాను అనుసరిస్తున్నవాళ్లం. ఈ చట్టానికి బద్ధులమై మనం జీవించాలి. ఏ వ్యక్తికాని, వర్గంకాని చట్టాన్ని ఉల్లంఘించజాలదు. దేశానికి ఎటువంటి శాసనం కావాలనిది మొత్తం జాతి, ప్రజలచే ఎన్నుకొనబడిన పార్లమెంటు నిర్ణయిస్తుంది. ఈ చట్టంకింద మనం సాధ్యమైన ప్రగతిని సాధించి పార్లమెంటు ఆదేశాలకు అనుగుణంగా నాయకత్వాన్ని అధికారాన్ని, ఒక వర్గంనుంచి, మరో వర్గానికి బదిలీచేయవచ్చు. మరోవిధంగా చెప్పాలంటే అధికారం బదిలీకి నాయకత్వంతో మార్పుకు మనకొక పద్ధతి ఉన్నది. ఇది అందరి శ్రేయస్సుకు అనుగుణమైన పద్ధతి. ప్రజాస్వామ్యానికి వాస్తవమైన అర్థం ఇదే.

నెహ్రూ రూపొందించిన మతులిక విధానాలను మనం కలకాలం అనుసరిస్తున్నామని, ప్రజాస్వామ్యం, సోషలిజం, లౌకిక రాజ్యం, వివిధ విధానాలకు విజ్ఞానిక అర్థాన్ని నెహ్రూ వివరించారని రాష్ట్రపతి అన్నారు. ఈ సూత్రాలను అనుసరించడం మన కర్తవ్యమని ఆయన చెప్పారు. ఇవన్ని సాధించామన్న సంతృప్తి నెహ్రూకు ఎన్నడూ లేదని, ఆయన తన లక్ష్యంవైపే ఏకాగ్రత చూపారని, ఆయన మనకు మార్గాన్ని చూపి, ఈ ఆదర్శసాధనకు కృషి చేయవలసిందిగా కోరారని ఆయన చెప్పారు.

నెహ్రూ పేరిట స్టేడియం నిర్మించినంత మాత్రాన చాలదని, ఆయన ఏ లక్ష్యం కోసం కృషి చేసినదీ, ఆయన ఏ సూత్రాలను మనకు సూచించినదీ, ఉత్తమ భారతం, ఉత్తమప్రపంచ నిర్మాణానికి ఇది ఎంత అవసరం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి అన్నారు.

దేశానికి నెహ్రూ సూచించిన మతరహిత లౌకిక విధానాన్ని గురించి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రస్తావిస్తూ, మతరహితవిధానం అంటే ఏమిటో సరిగా తెలియకే చాలామంది ప్రజలు అపోహపడుతున్నారని, దీని అర్థం మతంపట్ల వ్యతిరేకత కాదని, ప్రభుత్వం ప్రత్యేక మతాన్ని అనుసరించక అన్ని మతాలపట్ల సహనం, ఆదరణ చూపడమని అన్నారు. అన్ని మతాలను గౌరవించడమంటే భారత్ మతులిక సూత్రాలను, భారతీయ దృక్పథాన్ని అనుసరించడమేనని ఆయన వివరించారు.

మార్కాపురంలో బియ్యం వర్తకునిపై కేసు

మార్కాపురం, జులై 29—స్థానికసివిల్ సప్లయి తహసిల్దార్ శ్రీ ఎన్. మహబూబ్ అలీ మొన్న ఇక్కడ ఒక దుకాణంపై దాడిచేసి బియ్యాన్ని కిలో 98పైసలకు అమ్ముతున్నందుకు దుకాణదారునిపై కేసు నమోదుచేసి స్థానిక సబ్ డివిజల్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పరాలని దేశారు.

Account Test Andhra Pradesh for: Executive officers, Subordinate officers, Parts I, II, W.D. Headmasters, Deputy Inspectors Test, Zilla Parishad Account Test, Postal tuition offered. Prospectus free. Apply to: Account Test Institute; Egmore; Madras-8

మిగనిగలాడు నెల్ల నీ నిడుపాటి
అందమైన కేశములకు
కేశవర్ధిని
ఆదర్శమైన హేర్ ఆయిల్

కేశవర్ధిని షాంపు
ఉపయోగించి మీ కురులను
శుభ్రముగా, సువాసనగా ఉంచండి.
కేశవర్ధిని ప్రొడక్ట్స్,
మద్రాసు 14

పీడిత ప్రజానీకానికి ఉత్తేజం కలిగించిన లెనిన్ విప్లవం

లెనిన్‌గ్రాడ్ సభలో కామరాజ్ వివరణ: రష్యన్ల త్యాగాలు ప్రపంచానికి ఆదర్శప్రాయమని ప్రకటన

లెనిన్‌గ్రాడు, జూలై 29:

సామ్రాజ్యవాదుల అధికార ప్రాబల్యానికి గురి అయిన భారత్‌తో సహా ప్రపంచంలోని పీడిత ప్రజానీకం తమ స్వాతంత్ర్యంకోసం పోరాడడానికి లెనిన్ నాయకత్వాన రష్యాలో జరిగిన విప్లవం మనలో తేజాన్ని కలిగించినదని భారత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఇక్కడ పురపాలక సంఘ భవనంలో లెనిన్‌గ్రాడ్ సోవియెట్ ఏర్పాటు చేసిన గౌరవార్థం చేసిన విందులో మాట్లాడ వారు శ్రీ కామరాజు ఇలా అన్నారు:

"మీ నగరం లెనిన్‌గ్రాదు, చారిత్రాత్మకమైనది. జగద్విదితమైనది. మొత్తం ప్రపంచ సభ్యత్వానికి, మైత్రి గౌరవాలు చూరగొనదగినది. లెనిన్ ప్రారంభించిన మహోన్నత విప్లవానికి ఇది కూడా. ఈ విప్లవం సోవియెట్ యూనియన్ ప్రగతిని సాధించడానికే కాక మొత్తం ప్రపంచంలోని పీడిత ప్రజానీకానికి ఉత్తేజం కలిగించింది. మా భారత ప్రజలకు లెనిన్‌పట్ల అపార గౌరవాభిమానాలు కలవు. లెనిన్ విప్లవం భారత్‌లోని జాతీయోద్యమానికి ఉత్తేజం కలిగించింది. భారత ప్రజలు సామ్రాజ్యవాదులనుంచి జాతీయ విమోచన సాధనకు ఉద్రేకంతో పోరాడడానికి ఇది ఎంతో తోడ్పడింది.

"బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాడి భారత్ తెచ్చుకున్న స్వాతంత్ర్యం పట్టి రాజకీయ స్వాతంత్ర్యం మాత్రమే కాదు. దీనికి తోడుగా లక్షలాది పీడిత ప్రజానీకం శ్రేయోభివృద్ధికై సాంఘిక, ఆర్థిక విప్లవాలు తేవాలి. మేము లెనిన్ బోధనలనుంచి నేర్చుకున్న గుణపాఠం ఇదే.

"రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో స్వాతంత్ర్య రక్షణకోసం మీ ప్రజలు హృదయ విదారకమైన బాధ తెచ్చిపెట్టిన గురి అయ్యారు. నేను ఇక్కడకు వచ్చిన తర్వాత ఆ సంఘటనలన్నీ నన్ను ఆకట్టుకున్నవి. మానవుడు గౌరవంతో, హుందాతో బ్రతకవలసి వుందని, అలా కాని పక్షంలో మరణించడమే మేలనిపిస్తుందని ఈ నగర ప్రజలు ప్రపంచానికి చాటి చెప్పారు. జీవించడం అంటే అర్థం పూర్తికే బతకడంకాదు. గౌరవంతో జీవించడం. అందుకే అన్ని వైపులనుంచి మృత్యువు చుట్టుముట్టినా, ఎంతో తీవ్రమైన ఆపదలో చిక్కుకున్నా, మీ ప్రజలు చలించలేదు.

"ఈ నగరంలో ప్రాణాలొడ్డి త్యాగాలు చేసినవారు తమ ప్రజలకోసం మాత్రమే కాక, మొత్తం మానవాళి సంక్షేమంకోసం అవిధంగా చేశారు. వారు తమ ఆదర్శం ద్వారా, త్యాగాల ద్వారా ప్రపంచంలోని ఇతర ప్రజలు దీనిని అనుసరించదగినదిగా నిరూపించారు.

"లెనిన్‌గ్రాడ్ వీరుల నగరం. అందుకే మీ నగరం ప్రజలందరి గౌరవాభిమానాలు చూరగొనదగినదని నేను చెప్పాను."

లెనిన్‌గ్రాడ్ ప్రజలతో సహా సోవియెట్ యూనియన్ భారత్‌కు చేసిన సహాయానికి కామరాజు కృతజ్ఞతలు తెలిపారు. "మా సంక్షేమం పట్ల మీకు ప్రగాఢమైన ఆసక్తి కలదు. ఇందుకు నేను కృతజ్ఞుడను" అన్నారాయన.

భారత్—సోవియెట్ సహకారం ఆర్థిక రంగానికి మాత్రమే పరిమితంకాదనీ, ఉభయ దేశాలు కూడా ప్రపంచ శాంతి పరిరక్షణకు ఎంతో ఆసక్తి కలిగి వున్నందున రాజకీయ రంగంలో కూడా ఈ సహకారం కలదని ఆయన వివరించారు.

"ప్రపంచ ప్రజలు యుద్ధ విముక్తులయి, శాంతియుతంగా జీవించాలన్నది మన ప్రగాఢ ఆకాంక్ష. యుద్ధం మానవాళిని వినాశం చేయడమే కాక, నాగరికతను కూడా విధ్వంసంచేసి యుద్ధకాలంలో మానవులను దాసులుగా మారుస్తుంది. అందువల్ల ఉభయదేశాల ప్రజలు తమకోసమేకాక, మొత్తం ప్రపంచంకోసం శాంతి సాధనకు, యుద్ధ నివారణకు కలసి పనిచేయాలి. ఏకోన్ముఖమైన ఈ ఆశయాలు ఇంతింతగా, మరింతగా పటిష్ఠం కావాలి" అని కామరాజు అన్నారు.

—:o:—

చిన్న కార్ల తయారీపథకం

ప్రస్తుతానికి విరమణ: కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ, జులై 29: ప్రస్తుతానికి చిన్న కారు పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు జరపబోవడం లేదని తెలుస్తోంది.

అయితే చిన్న కార్ల తయారీకి ప్రయివేటు వ్యక్తులవద్దనుంచిగాని, రాష్ట్ర ప్రభుత్వాలవద్దనుంచిగాని ప్రతిపాదనలు అందినట్టయితే వాటిని యోగ్యతలు బట్టి పరిశీలించడం జరుగుతుంది.

ఈ చిన్న కార్ల తయారీ పథకం అమలుకు అనుమతి ఇవ్వవలసిందిగా మైసూరు ప్రభుత్వం ఈ వరకే కేంద్రాన్ని కోరివున్నది.



ఈనెల 19న హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ పరికరాల ఎగుమతి మహాసభను రాష్ట్ర రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ వి.బి.రాజాగారు ప్రారంభించారు.

చైనా పట్ల రష్యా, అమెరికాల కుట్ర

చెన్ యీ ఆరోపణ: పెకింగ్‌పట్ల భారత్, పాక్ వ్యతిరేకతకు పరిగొల్పుతున్నట్ట

హాంగ్‌కాంగ్, జులై 29:

చైనాపట్ల భారత్—పాక్ వ్యతిరేకతను రేకెత్తించాలని అమెరికా, రష్యాలు కుట్రపన్నుతున్నవని చైనా విదేశాంగ మంత్రి చెన్ యీ నిన్న ఆరోపించారు.

పాకిస్తాన్ వాణిజ్య మంత్రి ఘులాం ఫరూక్ గౌరవార్థం పెకింగ్‌లో ఏర్పాటు చేసిన విందులో మాట్లాడుతూ చెన్‌యీ చైనా విధంగా అన్నారు.

ఈ కుట్ర చైనాకు, పాకిస్తాన్‌కు కూడా హానికరమని చెన్‌యీ పేర్కొంటూ, చైనా, పాకిస్తాన్ ప్రజలు కాని, ప్రభుత్వాలు కాని ఈ కుట్రకు లోబడివున్న నమ్మకం తనకు కలదన్నారు.

"అమెరికా సామ్రాజ్యవాదులు," "సోవియెట్ సిద్ధాంత విద్రోహులు," "భారత విస్తరణ వాదులు"కు చైనా, పాకిస్తాన్‌ల మైత్రి గిట్టడంలేదని చెన్‌యీ అన్నట్టు నవ చైనా వార్తా సంస్థ తెలియజేసింది.

పాకిస్తాన్ పట్ల, కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయ హక్కుపట్ల చైనా మద్దతు కొనసాగగలదని చెన్‌యీ హామీ ఇచ్చారు.

పాకిస్తాన్ ప్రజల స్వాతంత్ర్య పరిరక్షణలోను, స్వయం నిర్ణయ హక్కు సాధనకు కాశ్మీర్ ప్రజలు సాగించే న్యాయసమ్మతమైన పోరాటంలోను చైనా మద్దతు అభించగలదని ఆయన చెప్పారు.

"శత్రువులు వ్యతిరేకించే వారిని సమర్థిస్తూ, శత్రువులు సమర్థించేవారిని వ్యతిరేకించడం చైనా విధానమని అధ్యక్షుడు మావో సెటుంగ్ చెప్పారని" చెన్‌యీ అన్నారు.

పాకిస్తాన్ విదేశీ దురాక్రమణకు గురి అయినప్పుడు తాము తప్పక సహాయపడగలమని ఆయన చెప్పారు.

ఫరూక్ సమాధానమిస్తూ, చైనాతో మైత్రి పాకిస్తాన్‌కు ఆనందదాయకమని జాతికి ముప్పు సంభవించినప్పుడు చైనా చేసిన సహాయం మరువరానిదని అన్నారు. గత నవంబరులో భారత్ పాకిస్తాన్‌ల మధ్య జరిగిన పోరాటాన్ని గురించి ఆయన అన్యాపదేశంగా ప్రస్తావించినట్టు కనపడుతున్నది.

సూడాన్ కొత్తప్రధాని

ఆర్తూం, జులై 28: సూడాన్ కొత్త ప్రధానిగ శ్రీ సయద్ సాదిక్‌అల్ మహదీ ఎన్నికైనారు. ఉమ్మాపార్టీకి చెందిన యీయన వయసు 30 సం. లు మాత్రమే. అధునిక సూడాన్ నిర్మాత మహదీవంశస్థుడు.

పోయినవారం పాత ప్రధానిపై విశ్వాస రాహిత్యతీర్మానం తెచ్చి అభిశంసించి సూడాన్ పార్లమెంటు అతనిని రాజీనామా చేయించి యీ ఉమ్మాపార్టీ నాయకుని ఎన్నుకున్నది. మాజీ ప్రధాని కూడా ఉమ్మా పార్టీ నాయకుడే.

సభా హక్కుల సంఘం 7వ నివేదిక

విశ్వాసరాహిత్య తీర్మానం అనంతరం పరిశీలన

న్యూఢిల్లీ, జులై 28: అవిశ్వాస తీర్మానంపై చర్చ తర్వాత సభాహక్కుల సంఘం 7వ నివేదిక పరిశీలనకు సమయం కేటాయించడానికి సభాపతి హుకుంసింగ్ నేడు లోక్ సభలో గంటసేపు చర్చ జరిగిన అనంతరం అంగీకరించారు.

అసలు ఈ వివాదాస్పదమైన నివేదికను నేడు పరిశీలించవలసి ఉన్నది కాని సభా హక్కుల సంఘం వాల్గవ నివేదికను వ్యతిరేకిస్తూ శ్రీ కపూర్‌సింగ్ ప్రవేశపెట్టిన పత్రం సభ్యులకు జారీచేస్తేనేగాని సంప్రదమైన చర్చ జరగదని శ్రీ కామత్, శ్రీ కపూర్‌లతో సహా కొందరు ప్రతిపక్ష సభ్యులు పేర్కొన్నందున డాక్టర్ లోహియా, శ్రీ మధులిమాయేలు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అనుసరించి ఈ నివేదిక పరిశీలనను వాయిదా వేశారు. వాల్గవ నివేదికలో మధులిమాయే కేసు గురించి పేర్కొనబడింది.

వాల్గవ నివేదిక నుంచి కొన్ని భాగాలను సభా హక్కుల సంఘం తొలగించి వందున ఈ పత్రాన్ని సభ్యులకు జారీ చేయరాదని తాను నిశ్చయించినట్టు సభాపతి చెప్పారు.

వాల్గవ నివేదికను అనుబంధించిన శ్రీ కపూర్‌సింగ్ పత్రంలో రెండు పేరాలు తొలగించాలని ఉప సభాపతి కృష్ణమూర్తిరావు చేసిన నిర్ణయాన్ని సభా హక్కుల సంఘం ఆమోదించింది.

చెవుడా లేక సరిగా వినపడదా?

మా సలహాదారుడు ఆడియో మీటరుతో మీ చెవులను పరీక్షించుటకు ARPHI OTICON(ఆర్ఫీ ఆటికన్) శ్రవణ సాధనములలోని సరికొత్త వానిలో మీకు తగినవి ఇచ్చుటకై మీ ప్రాంతములకు వచ్చుచున్నారు.

- ఉచితముగా సలహాలు వచ్చినవారి కందరికీ ఇవ్వబడును.
- ఉచితముగా ఆడియోమీటర్ పరీక్షలు—కొనువారికి మాత్రమే.
- శాస్త్రీయమైన సాధనములు చెవిటి స్థాయికి తగినట్లు బిగింపబడును.
- పాత శ్రవణ సాధనము తగిన ధరకు తీసుకొనబడును.
- కంటి కగుపడని సాధనములు గలవు. (చెవిపోను కనుపడదు)

వీరి మకాములు గమనించి సలహాలు పొంది లాభపడండి.

స్థలం	అడ్రెసు	తేది
విశాఖపట్నం	లాడ్జి బృందావన్. దాబా గార్డెన్, విశాఖపట్టణం.	జూలై 31 మరియు ఆగస్టు 1, 2 తేదీలు
విజయనగరం	జ్యోతిమహల్, బోర్డింగ్ & లాడ్జింగ్, విజయనగరం.	ఆగస్టు 3, 4 & 5 తేదీలు
కాకినాడ	శ్రీనివాస లాడ్జింగ్, టంక్‌రోడ్, శ్రీకాకుళం	ఆగస్టు 6, 7 & 8 తేదీలు

సంప్రదింపువేళలు: ఉ. 8-30 నుండి మ. 12-30 వరకు
సా. 2-30 నుండి సా. 6-00 వరకు
మకాం కడపటి దినమున: ఉ. 8-30 నుండి మ. 12-30 వరకే

హియర్ టోన్ ఏజెన్సీస్
13/2, శివజ్ఞానంరోడ్, పాండీబజార్, టి నగర్, మద్రాస్-17.
హెడ్ ఆఫీసు: పి బి నెం 4130, బొంబాయి-7.



కోకో మాల్ టీన్
శక్తిని పుష్టిని యిచ్చే ఆదర్శ ఆహార పానీయము

ఇందులో నిండు మీగడ పాలు. కోకో. మేలజాతి బార్లీ మాల్ మరియు గూకోస్ నీరుతో కలుపబడినందున, కోకోమాల్ టీన్ నీకు అనిగి—అంటే కండరములు, బలమైన బొమికలు పెంచుటకు, జవసత్వములు వృద్ధి యగుటకు కావలసిన ప్రొటీన్, కార్బొహైడ్రేట్, ఖనిజ లవణములను ఇస్తుంది. కోకో మాల్ టీన్‌నందు ఎ, బి, 1-2 మరియు డి విటమినులు నిండుగా కలిసి. మిమ్ము నాషారుగా, తాజాగా నుంచును. ఆరోగ్యంగావున్నా, జబ్బుగా వున్నా, వయసులోనివారికి, ముసలివారికి, పసి నిచే ఆదర్శ పానీయం. కోకోమాల్ టీన్ అలసిన నరములకు బలమునిస్తూ నాతులో నిద్రకుముందు పుచ్చుకొంటే గాఢనిద్రపోవచ్చు.

కోకో మాల్ టీన్ లేబరేటరీస్
ప్రొప్రయిటర్లు గ్రేడ్ లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్,
46, పూనా రోడ్ నెం. 5. ఫోన్: 52835

TL-NP-26

వీరిచా సేర్స్ ఆఫీసు: 76 ఎల్లీస్ రోడ్డు, మౌంట్ రోడ్డు, మద్రాసు-2.
ఫోన్: 85982 తంతి: SOUTHLANI

క్రీడారంగం:

ప్రపంచ ఫుట్‌బాల్ పోటీలు: పోర్చుగల్ కుతృతీయ స్థానం, రష్యాకు నాల్గవ స్థానం లభ్యం

లండన్, జులై 29—ప్రపంచపుట్‌బాల్ పోటీలలో పోర్చుగల్ నిన్న సోవియెట్ యూనియన్‌పై 2—1 గోలుతో నోడించి తృతీయ స్థానాన్ని సంపాదించుకొన్నది. సోవియెట్ యూనియన్‌కు నాల్గవ స్థానం లభించింది.

ఆటఇక ఒక నిముషంతో అయిపోతుందనగా పోర్చుగల్ జట్టులోని టూరెస్ గోలు చేసి తమ జట్టుకు కావ్య పతకాన్ని సాధించాడు.

నిన్నటి ఆటలో ఏ జట్టూకూడా అంత ఉత్సాహాన్ని చూపలేదు.

లాల్ ఓటమి

బాడెన్, బాడెన్, జులై 29—ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ టెన్నిస్ పోటీలలో పురుషుల సింగిల్స్‌లో భారతీయ ఆటగాడు ప్రేమ్‌జిత్‌లాల్‌ను డచ్చిరాఫిరా ఆటగాడు బాల్‌మాడ్ 6—8, 4—6 గేముల తో నోడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకొన్నాడు.

లాల్, మాడ్‌లు కలసి పురుషుల డబుల్స్ మొదటి రౌండ్‌లో స్కాల్‌తీసిల్ (ఆస్ట్రేలియా) హెల్రిగ్స్ (పశ్చిమ జర్మనీ)లపై 6—4 6—3 గేముల తో గెలుపొందారు.

అక్టోబర్‌లో అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు

న్యూఢిల్లీ, జులై 29— జవహర్‌లాల్ నెహ్రూ స్మారక అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు అక్టోబర్ 11 నుంచి 16 వరకు ఇక్కడ ఉత్తర రైల్వే హాలులో జరుగుతాయి.

కేంద్ర సమాచార శాఖా మంత్రి శ్రీ రాజ బహదూర్ అధ్యక్షతన పోటీల నిర్వాహక సంఘాన్ని ఏర్పాటు చేశారు. 38 మంది ప్రముఖ ఆటగాండ్రను పంపవలసిందిగా 28 దేశాలకు ఆహ్వానాలు పంపారు.

గత ఏడాది థామస్ కప్‌ను సాధించుకొన్న టినేష్ ఖన్నా ఈ ఏడాది పోటీలలో పాల్గొనే భారతీయ ఆటగాండ్ర జాబితాలో అగ్రస్థానంలో వున్నాడు. ఈ ఏడాది పోటీలలో దిగువ దేశాలనుంచి బ్రాకెట్లలో తెలిపిన సంఖ్యలో ఆటగాండ్రు పాల్గొంటారు

థాయ్‌లాండ్ (4), హాంగ్‌కాంగ్ (2), ఇండోనేసియా (2) ఇంగ్లాండ్ (2) ఆస్ట్రేలియా (1) బర్మా (1) కెనడా (2), సింహళ (2) పశ్చిమ జర్మనీ (1) తూర్పు జర్మనీ (1) కీన్యా (2) నేపాల్ (1), న్యూజిలాండ్ (1) పాకిస్తాన్ (2) ఫిలిప్పీన్స్ (1), ఉగాండా (1) మలేసియా (4) జపాన్ (4), డెన్మార్క్ (2) అమెరికా (2).

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పేరిట స్త్రీల సింగిల్స్ ట్రోఫీ నొక దానిని ఏర్పాటు చేయగలమని నిర్వాహక సంఘం గౌరవ కార్యదర్శి శ్రీ హర్నామ్‌సింగ్ పత్రికల వారికి తెలియచేశారు.

నవరాత్రి
100 వరోజు
పండుగ సందర్భంలో
ఆంధ్ర ప్రేక్షక మహాశయులందరికీ
కృతజ్ఞతాభివందనాలు
నిర్మాత ఏవి.సుబ్బారావు. దర్శకుడు టి.రామారావు
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
విజయబామండేశ్వరీ పిక్చర్స్
నవయుగ

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone Vijayawada 5667, 5226.